




నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
వైఎస్ఆర్ కడప / అన్నమయ్య
01 ఆదివారం సెప్టెంబర్ 2024 పేజీలు 08



















## నిరుపేదలను ధనికులను చేయడమే ముఖ్యమంత్రి ఉద్దేశ్యం

**చమ్మర్తి జగన్ మోహన్ రాజు**



5లో

## పెండ్లి మరి మండలంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సుడిగాలి పర్యటన

**అడుగడుగునా ప్రజల అభివాదం పలికిన కార్యకర్తలు**



4లో

పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్:రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి శనివారం పెండ్లి మరి మండలంలో సుడిగాలి పర్యటన చేశారు

# దాదాపు కోటి రూపాయల అక్రమ మద్యం పట్టివేత

## ఆరు మంది నిందితులు అరెస్టు - వివరాలు వెల్లడించిన డి.ఎస్.పి మురళి

పులివెందుల క్రైమ్, మేజర్‌న్యూస్ : గోవా రాష్ట్రానికి చెందిన దాదాపు కోటి రూపాయలు విలువచేసే అక్రమ మద్యం పట్టుకోవడం జరిగిందని నిందితులు 6 మందిని అరెస్టు చేసి కేసు నమోదు చేయడం జరిగిందని డీఎస్పీ మురళి విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడప జిల్లాఎస్ పి మౌఖిక ఆదేశాల మేరకు మరియు ఎస్ డి పి ఓ, పులివెందుల వారి ఆదేశాల మేరకుపులివెందుల అర్బన్ పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీసు జి.జీవన్ గంగానాథ్ బాబు తన సిబ్బందితో పాటు30.08.2024వ తేదీ మధ్యాహ్నం 1:50 గంటల నుండి పులివెందుల టౌన్ మరియు మండలములోని రాయలపురంతుమ్మలపల్లి గ్రామం వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా మధ్యాహ్నం 2.00 గంటల సమయములో ఎలాంటిలైసెన్స్/అనుమతులు లేకుండా అధిక ధరలకు అమ్ముకొనుటకు గాను అక్రమముగా పెద్ద ఎత్తున గోవా

2లో



# అందరూ సురక్షితంగా ఉండాలి

## కమిషనర్ వై.ఓ. నందన్

కడప కార్పొరేషన్ మేజర్‌న్యూస్: రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు అందరూ సురక్షితంగా ఉండాలని కమిషనర్ వైవా నందన్ కోరారు. అయన మాట్లాడుతూ గత రెండు రోజులుగా కురుస్తున్న తేలికపాటి వర్షం కారణంగా, అందరూ సురక్షితంగా ఉండి అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని మేము కోరుతున్నామన్నారు. సానిటేషన్, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ సంబంధిత సహాయం లేదా అత్యవసర పరిస్థితుల కోసం కడప మునిసిపల్ కార్పొరేషన్ కంట్రోల్ రూమ్‌ను 24/7 సంప్రదించాలని. కంట్రోల్ రూమ్ నంబర్: 9949 093772 ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మీ సందేహాలు లేదా సమస్యల కోసం మా బృందం సహాయం అందుబాటులో ఉంది. దయచేసి అప్డేట్‌లో ఉండండి మరియు మీ భద్రత కోసం సురక్షిత నిబంధనలను పాటించాలని కోరారు.

# అవ్వాతాతాలో మోములో సంతోషం నింపిన సిఎమ్ చంద్రబాబాబు

## టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు అమిర్ బాబు



కడప కార్పొరేషన్ మేజర్‌న్యూస్: అవ్వా తాతల మోములో సంతోషం నింపిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుదేనని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు అమిర్ బాబు స్పష్టం చేశారు. కడప నగరంలో శనివారం 38వ డివిజన్ లో చేపట్టిన సామజిక పింఛన్ల పంపిణి కార్యక్రమంలో అయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయితానే నాలుగు వేల పింఛన్ ను ఇస్తానని మాట చెప్పి మాటకు కట్టుబడి పింఛన్ ఇవ్వడం జరిగినది. అవ్వ తాతలు అందరూ అత్యంత సంతోషంగా ఈ పింఛను కార్యక్రమాన్ని పండుగ కార్యక్రమంగా జరుపుకోవడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా అలాగే మహిళలకు తొందర్లోనే ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇచ్చే కార్యక్రమానికి కూడా శ్రీకారం చుట్టడం జరుగుతుందని ఈ సందర్భంగా అమీర్ బాబు గారు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి నాసర్ అలీ 38 వ డివిజన్ ఇంచార్జ్ ఆదిల్ ,డాక్టర్ వర కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఏపి గొర్రెలు,మేకల పెంపకం దారుల సమాఖ్య నూతన కమిటీ ఎన్నిక

## రాష్ట్ర అధ్యక్షులుగా డిఎం ఓబులేష్ యాదవ్



కడప సిటి, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ గొర్రెలు మేకల పెంపకం దారుల సమాఖ్య ఆవిర్భావ దినోత్సవ సభ నిర్వహించారు ఇందులో భాగంగా నగరం లోని స్థానిక వైఎస్సార్ ప్రెస్ క్లబ్ నూతన కమిటీని ఎన్నికోవడం జరిగింది ఇందులో భాగంగా రాష్ట్ర అధ్యక్షుడుగా డి.ఎం ఓబులేసు యాదవ్, ప్రధాన కార్యదర్శిగా తెలదార్ల విజయ్ కుమార్ యాదవ్ గౌరవ సలహాదారులు బుర్రి రెడ్డయ్య యాదవ్, ఓబులేసు, అయ్యవారయ్య యాదవ్‌లు కాగా వీరితో పాటు ఉపాధ్యక్షులు చెన్నారెడ్డి యాదవ్, తెల్లదార్ల మల్లికార్జున యాదవ్,కె. శ్రీనివాస్ యాదవ్,సహాయ కార్యదర్శులు పార్ల శ్రీనివాసులు యాదవ్, త్రివిక్రమ్ యాదవ్, పి. రమేష్ బాబు,వంశీ యాదవ్ సభ్యులు పీర్ల నాగమల్లయ్య యాదవ్, శ్రీను,కిరణ్ కో ఆప్షన్ మంది సభ్యులతో కలిపి 21మందితో నూతన రాష్ట్ర కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# పండుగ వాతావరణంలో పెన్షన్ పంపిణీ



పెంట్లి మర్రి, మేజర్‌న్యూస్ : మండలంలోని వెల్లటూరు గ్రామంలో శనివారం ఎం,పీ,డీ,వో చేతుల మీదుగా పెన్షన్ పంపిణీ కార్యక్రమం పండుగలాగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పెన్షన్ పంపిణీ కార్యక్రమం పండుగ వాతావరణంలో జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న పెన్షన్ ను ప్రతి ఒక్కరు పెన్షన్ తీసుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లక్ష్మీపతి సచివాలయం సిబ్బంది ఇంటి వద్దకే వచ్చి పెన్షన్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# జోరు వానలోను ఆగని పెన్షన్లు పంపిణీ



యర్రగుంట్ల, మేజర్‌న్యూస్: దేశంలో తొలిసారిగా ఒక రోజు ముందే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్‌ల ఎన్డీఏ ప్రభుత్వం ఒకరోజు ముందే పెన్షన్ పంపిణీ చేయాలని తీసుకున్న నిర్ణయం హర్శించదగ్గ విషయమని జమ్మలమడుగు నియోజకవర్గ జనసేన కోఆర్డినేటర్ దేరంగుల జగదీష్ సతీమణి దేరంగుల ఈశ్వరి కొనియాడారు. శనివారం తెల్లవారుజామున నుండి జోరు వర్షంలో కూడా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కంపెనీ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ ఒకటో తేదీ ఆదివారం సెలవు దినం కావడంతో అధిష్టానం ఆదేశాలతో ఒకరోజు ముందే పింఛన్ల పంపిణీ చేసే కార్యక్రమం జరిగిందన్నారు.

# గత ప్రభుత్వం కంటే చంద్రబాబు మెరుగైన పాలన

## అన్ని రంగాలలో రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే బాబుతోనే సాధ్యం

## రాష్ట్ర మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి షేక్ మహబూబ్ బాషా



పులివెందుల అర్బన్ మేజర్‌న్యూస్ : గత ప్రభుత్వం పాలన కంటే చంద్రబాబు మెరుగైన పాలన అందిస్తూ అన్ని రంగాలలో రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే ఒక్క చంద్రబాబుతోనే సాధ్యమవుతుందని రాష్ట్ర మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి షేక్ మహబూబ్ బాషా, నల్ల గారి భాస్కర్ రెడ్డి లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భగంగా శనివారం పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డు ద్వారకా నగర్ ,పెద్ద కొండప్ప కాలనీ లలో పెన్షన్ పంపిణీ కార్యక్రమాల్లో వారు పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వం కంటే చంద్రబాబు మెరుగైన పాలన అందిస్తున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ 1వ తేదీ శెలవు దినం కావడంతో ఒక రోజు ముందే ఆయా లబ్ధిదారులకు పెన్షన్‌లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఒకరోజు ముందుగా పెన్షన్ పంపిణీ చేయడంతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ ఖాసిం వలి, కాంబల్లె గంగాధర్ రెడ్డి, సచివాలయం సిబ్బంది ఉపేంద్ర తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# దాదాపు కోటి రూపాయల అక్రమ మద్యం పట్టివేత

(మొదటి పేజీ తరువాయి)



' రాష్ట్రముకు చెందిన మద్యంను రవాణాచేస్తూ ముద్దనూరు వైపు నుండి పులివెందుల వైపు కు ఐచ్చర్ వాహనము మరియుస్కార్పియో వాహనములు రాగా వాటిని ఆపి తనిఖీ చేసి, అక్రమ మద్యంను రవాణా చేస్తుండిన ఆరుగురిని అదుపులోనికి తీసుకొనగా మరో ముగ్గురు వ్యక్తులు పారిపోయినట్లు, వారి నుండి ఒక ఐచర్ లారీని, ఒక స్కార్పియో వాహనంనుమరియు సుమారు రూ. రూ..90,53,856 రూపాయలు విలువ చేసే 4,311.36 లీటర్ల గల 13008 బాటిళ్ళను స్వాధీనపరుచుకోవడము జరిగినది. చెమికల జనార్ధన్ రెడ్డి, వయస్సు: 43 సం.లు తండ్రి: పుల్లా రెడ్డి, వృత్తి: వ్యాపారం, ప్రస్తుతము నివాసము ఓఎంఆర్ కాలనీ, ప్రొద్దుటూరు టౌన్ మరియు మండలము, కడప జిల్లా. స్వగ్రామము డో.నెం.28-794-ఎ2, ఎన్‌జిఓ కాలనీ, నంద్యాల టౌన్ మరియు జిల్లా, గంగవరం నీలకంటా రెడ్డి, వయస్సు: 40 సం.లు తండ్రి: వీరా రెడ్డి, సోంపల్లి గ్రామము, ముద్దనూరుమండలము, కడప జిల్లా, పెద్ద సోమప్పగారి చంద్ర శేఖర్ రెడ్డి ఏ దిద్దకుంట శేఖర్ రెడ్డి, వయస్సు: సం,లు తండ్రి: సూర్యనారాయణ రెడ్డి, కులము: రెడ్డి, వృత్తి: వ్యవసాయం, ప్రస్తుతం నివాసము మసీదు దగ్గర, నగరిగుట్ట, పులివెందుల టౌన్, మండలము. స్వగ్రామం దిద్ది కుంట గ్రామము, సింహాద్రిపురం మండలం4 బాల క్రిష్ణ భరత్, వయస్సు- 21 , తండ్రి-బాలకృష్ణన్, పల్లియార్ నత్తం గ్రామం, నత్తం తాలుక, దిండుగల జిల్లా, తమిళనాడు, బి5 పూలు డయార్, వయస్సు-30 సంవర్షరాలు, తండ్రి తిరువన్నామలై, సాల్మన్ రాజ, వయస్సు-(28), తండ్రి - ముత్రాజ్, కస్తూరి భాయి స్ట్రీట్, కలక్కడు విల్లెజ్, నాగునరితాలుకా, తిరునల్వేలి జిల్లా, తమిళనాడు, పారిపోయిన వ్యక్తులు:-నాగరాజు, పులివెందుల భాస్కర్ రెడ్డి, ప్రొద్దుటూరు మగేష్ ఐచర్ వాహనం డ్రైవర్ అక్రమ రవాణాకు సహకరించినాడని తెలిపారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ పేరుతో ఒక మొక్క

## సిడిపిఓ వి.సునీత



వేంపల్లె, మేజర్‌న్యూస్: మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆదేశాల మేరకు అమ్మ పేరుతో ఒక మొక్క స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ వి.సునీత అన్నారు. శనివారం మండలంలోని కుమ్మరాంపల్లి గ్రామంలో ఉన్న అంగన్వాడీ కేంద్రంలో పిల్లలతో ఆమె మొక్క నాటి నీరు పోశారు. ఆమె మాట్లాడుతూ మొక్కలు నాటడంతో పాటు కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని, అలాగే పర్యావరణ పరిరక్షణకు మొక్కలు ఏ విధంగా ఉపయోగపడుతాయో వాటి అవగాహన పిల్లలకు చిన్న వయసులోనే కలిగి ఉండాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ స్వర్ణలత, సర్పంచ్ మునేష్, సచివాలయ ఉద్యోగులు శివకుమార్, లలిత, గర్భిణీ, బాలింత మహిళలు, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శనీశ్వరుడికి తైలాభిషేకం

## చమర్తి జగన్మోహన్ రాజు



సిద్ధవటం మేజర్ న్యూస్ సిద్ధవటం మండలం పెద్దపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని కనుములో పల్లె గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ మందగిరి శనీశ్వర స్వామిని దర్శించుకున్న అన్నమయ్య జిల్లా తెలుగు దేశం పార్టీ పార్లమెంటరీ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు శనివారం ఉదయం శని త్రయోదశి కావడంతో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి తైలాభిషేకం చేశారు ఆలయ ప్రధాన అర్చకులు జగన్మోహన్ రాజును ఆశీర్వదించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు

# ప్రజల సంక్షేమమే ధ్యేయంగా సీఎం చంద్రబాబు పాలన

## – 20వ వార్డు కౌన్సిలర్ తులసి రామకృష్ణ



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : సంక్షేమ పాలనకు సీఎం చంద్రబాబు నాయుడు నిదర్శనమని 20వ వార్డు కౌన్సిలర్ తులసి రామకృష్ణ అన్నారు. ఎమ్మెల్యే షాజ హాన్ బాషా సూచనలతో శనివారం వార్డు పరిధిలోని లబ్ధిదారులకు కౌన్సిలర్ పచ్చిపాల తులసి,ఆమె భర్త టిడిపి సీనియర్ నాయకులు పచ్చిపాల రామకృష్ణ ఆచారిలు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను అంద జేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు కట్టుబడి పని చేస్తున్నారన్నారు. ప్రజల కష్టాలను తీర్చేందుకు సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ఆదుకుంటున్నారన్నారు. దేశ చరిత్రలోనే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల కార్యక్రమం సరికొత్త అధ్యాయమన్నారు. ఒక్కరోజు ముందే లబ్ధిదారులకు పెన్షన్లు అందడంతో వారి ఆనందానికి అవధులు లేవన్నారు. ఒకే నెలలో రెండు దఫాలు పెన్షన్లు అందించిన ఘనత కూటమి ప్రభుత్వానిదే నన్నారు. మున్ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో ప్రజలు మరింత సంక్షేమ పాలనను చూడబోతున్నారన్నారు. ఎమ్మెల్యే షాజహాన్‌బాషా నాయకత్వంలో నియోజక వర్గ అభివృద్ధి పథంలో పయనిస్తోందని వెల్లడించారు.

# డిఎస్పి కొండయ్య నాయుడు సమర్ధవంతమైన పోలీస్ అధికారి

## టిడిపి బీసీ సెల్ రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్



మదనపల్లె,మేజర్ న్యూస్ : మదనపల్లి డి.ఎస్.పి దర్బార్ కొండయ్య నాయుడుని టిడిపి రాజంపేట పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఇందులో భాగంగా డిఎస్పి కి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా పి.సురేంద్ర యాదవ్ మాట్లాడుతూ డిఎస్పి కొండయ్య నాయుడు ఎంతో సమర్ధవంతమైన అధికారి అని, అలాంటి వ్యక్తి మదనపల్లెకి రావడం శుభ సూచకమన్నారు. ఆయన ఆధ్వర్యంలో నేరాల నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణ జరుగుతుందన్నారు. ఆయన బాధ్యతలు చేపట్టిన కొద్దిరోజుల్లోనే సత్ఫలితాలు వచ్చాయని కొనియాడారు. కార్యక్రమంలో సోమ శేఖర్, బేరి శ్రీని వాసులు, జయరాం రెడ్డి, రవీంద్ర, శ్రీనివాసులురెడ్డి జనసేన, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# నిరుపేదల పక్షపాతి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



మదనపల్లెటౌన్,మేజర్ న్యూస్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరుపేదల పక్షపాతి అని టిడిపి నాయకులు నాగూర్‌వలి (షో ఆప్ శీనా) స్పష్టం చేశారు. శనివారం 14వ వార్డు పరిధిలోని లబ్ధిదారులకు సచివాలయ సిబ్బందితో కలిసి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నాగూర్ వలి మాట్లాడుతూ ఎన్నికల వేళ ఇచ్చిన హామీ మేరకు పెన్షన్లను నేరుగా ఇళ్లకు వెళ్లి లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందని, దీంతో వారి ఆనందానికి అవధులు లేవన్నారు. సర్వసాధరణంగా ప్రతి నెల ఒకటో తేదీ పెన్షన్లు అందజేయాల్సి ఉండగా, సెప్టెంబర్ నెల ఒకటో తేదీ ఆదివారం కావ డంతో పేదల కష్టాలను దృష్టిలో ఉంచుకొని చంద్రబాబు నాయుడు ఒక్కరోజు ముందే పెన్షన్లను అందజేయాలని ఆదేశించడం ఆయన పాలనకు నిదర్శన మన్నారు. ఒకే నెలలో రెండుసార్లు పెన్షన్లను అందజేసి నట్లయిందన్నారు. ఇక ఎమ్మెల్యే షాజహాన్ బాషా నిరుపేదల సంక్షేమం, అభ్యున్నతి కోసం నిరంతరం పరితపిస్తున్నారని కొనియాడారు.

# మాతమ్మ తల్లిని దర్శించుకున్న తెదేపా నాయకులు



నందలూరు, మేజర్ న్యూస్‌బీ నందలూరు మండలం నాగిరెడ్డి పల్లి గ్రామ పంచాయతీలోని మాత మ్మ తల్లి జాతర మహోత్సవము సందర్భంగా ఆలయ కమిటీ పిలుపు మేరకు మొదటి రోజు సర్పంచుల సంఘం అధ్యక్షులు నాగిరెడ్డి పల్లి మేజర్ పంచాయతీ సర్పంచ్ జంబు సూర్యనారాయణ, నందలూరు పంచాయతీ సర్పంచ్ మోడపోతుల రాము తెదేపా పార్టీ నందలూరు మండల నాయ కులు కలిసి నారాయణరాజుపేటలో వెలసిన మాతమ్మతల్లి పూజా కార్యక్రమం లో పాల్గొని దర్శనము చేసుకోవడం జరిగినది. ఈ కార్య క్రమంలో వక్ఫ్ బోర్డు మాజీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ అమీర్, తుమ్మాది శివ,పఠాన్ మెహర్ ఖాన్,శివ నరసింహులు,షేక్ మౌల, దావన్ పాల్గొన్నారు.

# ఒక రోజు ముందే పెన్షన్ ఇచ్చాం

## నాగిరెడ్డిపల్లి సర్పంచ్ జంబు సూర్యనారాయణ



నందలూరు, మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా నందలూరు మండలం నాగిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ అరవపల్లిలో సామాజిక భద్రతలో భాగంగా ఎన్టీఆర్ పెన్షన్ భరోసా క్రింద పెన్షన్ లబ్ధిదారులకు ఒకరోజు ముందుగానే ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అందజేస్తుందని నాగిరెడ్డిపల్లి సర్పంచ్ జంబూ సూర్యనారాయణ పేర్కొన్నారు. శనివారం స్థానిక బంగ్లా సర్కిల్‌లో మాట్లా డుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానం మేరకు అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రతినెలా ఒకటో తేదీనే పెన్షన్ లబ్ధిదారులకు అందజేస్తుందన్నారు. ఆగస్టు నెల పెన్షన్ పంపిణీకి సంబంధించి సెప్టెంబర్ ఒకటవ తేదీ ఆదివారం రావడంతో ఒకరోజు ముందుగానే ఆగస్టు 31వ తేదీన అర్హులైన లబ్ధిదారులు అందరికీ పెన్షన్ అందజేస్తున్నామన్నారు. ఎడతెరపి లేకుండా వర్షం పడుతున్నప్పటికీ లెక్కచేయకుండా అధికారులు ఎన్డీఏ కూటమి నాయకులు తెల్లవారు జాము నుంచే లబ్ధిదారుల ఇంటికే వెళ్లి పెన్షన్ అందజేసే కార్య క్రమాన్ని చేపట్టారన్నారు. ఎన్డీఏ కూటమి ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రాధాన్యత క్రమంలో ఒక్కొక్కటిగా అమలు చేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# గూగుల్ క్లౌడ్ ఆవశ్యకతపై మిట్స్ కళాశాలలో అతిథి ఉపన్యాసం



కురబలకోట,మేజర్ న్యూస్ : మదనపల్లె ఇనిస్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ నందు కంప్యూటర్ సైన్స్ అండ్ టెక్నాలజీ వారు అతిథి ఉపన్యాసాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల పూర్వవిద్యార్థి బెంగళూరులోని యాక్సెంచర్ కంపెనీలో డేటా ఇంజనీర్ అసోసియేటుగా పని చేస్తున్న టి.మధుమిధన్ పాల్గొన్నారు. ఆధునిక వ్యాపార పరిష్కారాల కోసం గూగుల్ క్లౌడ్ ప్లాట్‌ఫారమ్‌ను ప్రభావితం చేయడంపై ఈ అతిథి ఉపన్యాసాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గూగుల్ క్లౌడ్ బీఐ, డేటా అనలిటిక్స్ డేటాబేస్ సొల్యూషన్‌ల సూట్‌ను అందిస్తుందని, ఇవి రిపోర్ట్‌లను ఆటోమేట్ చేస్తాయని, ట్రెండ్‌లను గుర్తించవచ్చునన్నారు.కస్టమర్ డేటాను విశ్లేషించవచ్చునని, కొత్త ఫీచర్‌లను అభివృద్ధి చేయుటకు ఇది ఒక మంచి ప్లాట్ ఫామన్నారు. ఇతర ప్లాట్‌ఫారమ్‌లకు కూడా జాప్యం సమస్యగా ఉంది కానీ గూగుల్ దానిపై పని చేసిందని, జాప్యం విష యానికి వస్తే,గూగుల్ క్లౌడ్ ప్లాట్‌ఫారమ్ ఇతరులతో పోలిస్తే తక్కువ జాప్యాన్ని కలిగి ఉందన్నారు.వర్చువల్ మెషీన్‌ల లైవ్ మైగ్రేషన్ అనేది ఇతర ప్లాట్ ఫారమ్‌లలో లేని ఒక ముఖ్య లక్షణం. వశ్యత, నియంత్రణ, భద్రత, అభి వృద్ధి మెరుగుదల విషయానికి వస్తే, గూగుల్ క్లౌడ్ హోస్టింగ్ ఇతర ప్లాట్ ఫారమ్‌ల కంటే మెరుగైందన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు.

# ప్రతి పేదవానికి టిడిపి భరోసా

## రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి



రాజంపేట రూరల్, మేజర్ న్యూస్ ప్రతి పేదవానికి టిడిపి భరోసా అందిస్తూ ఒక్కరోజు ముందుగానే పింఛన్ పపిణీ కార్యక్రమం చేపట్టడం ఆనందంగా ఉందని తేదేపా పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్‌మోహన్ రాజు తెలియ జేశారు. శనివారం రాజంపేట మండలం ఊటుకూరు పంచాయతీ నందు సచివాలయ సిబ్బందితో కలిసి లబ్ధిదారులకు పింఛన్ పంపిణీ చేశారు. ముందుగానే పింఛన్ పంపిణీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేసిన లబ్ధిదారులు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు ఈఓఆర్డి శివప్రసాద్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్రీకాం త్, వెల్ఫేర్ అసిస్టెంట్ రాణి, పార్లమెంట్ కార్యనిర్వాక కార్యదర్శి కోవూరు సుబ్రహ్మణ్యం నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు ఆర్.సతీష్ కుమార్ రాజు, మలిసెట్టి సుబ్బరాయుడు, కర్ణాటకం చెంగల్ రాయుడు, సాలువ కొండయ్య, సుబ్రహ్మణ్యం రాజు, పెంచల్ రాజు, కృష్ణంరాజు, వేల్పుల బాల, గ్రామ యువత పాల్గొన్నారు.

# పెన్షన్లు పంపిణీ



లక్కిరెడ్డిపల్లి , మేజర్ న్యూస్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు రాష్ట్ర మంత్రివర్యులు మండిపల్లె రాంప్రసాద్ రెడ్డి ఆదేశానుసారము శనివారం మండలంలోని అన్ని గ్రామపంచాయతీలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లను పంపిణీ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లి మాజీ జెడ్పిటిసి రెడ్డయ్య యాదవ్ తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు యనమల మదన్ మోహన్ సందర్భంగా మాట్లాడుతూ సామాజిక పెన్షన్లు ఒక్కరోజు ముందుగానే పంపిణీ చేయడం అభినందనీయమని ముఖ్యమంత్రి, మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు పెన్షనర్లు అందరూ హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో తెలుగు దేశం నాయకులు డాక్టర్ సేపినాయక్ ఆరిఫుల్ల బషీర్ జయచంద్రా రెడ్డి ముక్తార్ అహ్మద్ గురుస్వామి వెంకటేశ్వర్లు, సహదేవ, కుర్రా సునీల్, శివ, శ్రీనివాసులు, ఆదిమూలం రెడ్డిశేఖర్, దండ రామచంద్ర, మోడల్ స్కూల్ వైస్ చైర్మన్ చిట్లూరు చలపతి, అంగడి వెంకటరమణ, వాటర్ ప్లాంట్ మనీ, సతీష్, చక్రాల వెంకటసుబ్బయ్య, చికెన్ సెంటర్ వేణు, ఉడుము ప్రసా దు, గంపల ఆంజనేయులు, సచివాలయం సిబ్బంది, పంచాయతీ సెక్ర టరీ మధు, భారతి, నాగరాజు, అన్ని గ్రామాలు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మాభూమిలోకి దౌర్జన్యంగా ప్రవేశించి దాడులు చేస్తున్నారు

## బాధితుడు టి.రజనీకాంత్ రెడ్డి ఆవేదన

మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : మా భూమిలోకి దౌర్జన్యంగా ప్రవేశించి దాడులకు పాల్పడుతున్నారని రామిరెడ్డిగారి పల్లికి చెందిన టి.శ్రీరామ్ రెడ్డి కుమారుడు టి.రజనీకాంత్ రెడ్డి శనివారం తాలూకా పోలీసులకు ఫిర్యాదు చేశాడు.బాధితుడి కథనం మేరకు వివరాలు.తమ గ్రామానికి చెందిన టి.నరసింహారెడ్డి కుమారుడు టి.హర్షవర్ధన్ రెడ్డి అనే వ్యక్తి శనివారం తనకి ఫోన్ చేసి ఊరికి వీఆర్వో వచ్చాడని,వెంటనే రమ్మన్నాడని తెలిపాడు.తాను పల్లికి వెళ్లిన వెంటనే భూమికి సంబంధించిన పట్టాదారు పాసుపుస్తకాలు చేయవద్దని వీఆర్వోకు చెబుతావా అంటూ తనపై దాడి చేశాడని ఆవేదన వ్యక్తం చేశాడు.గతంలో తాను 4.5 కుంటల భూమిని వారి వద్ద నుండి కొనుగోలు చేశానని,అందుకు అడ్వాన్స్ కింద రూ.11.80 లక్షలు చెల్లించానన్నారు.అయితే సదరు భూమిని రిజిష్టర్ చేసి ఇవ్వకపోగా,నా భూమిలో జెసిబితో గాడి కొట్టారన్నారు.అంతేకాకుండా నీ అంతుచూస్తానని,చంపుతానని భయభ్రాంతులకు గురిచేస్తున్నాడని వాపోయాడు.సదరు వ్యక్తి నుండి తనకు ప్రాణహాని ఉందని,కావున రెవెన్యూ సిబ్బంది,పోలీసులు తనకు రక్షణ కల్పించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశాడు.

## ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి



జమ్మలమడుగు రూరల్ మేజర్ న్యూస్: శనివారం నాడు జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా విలేకరులతో నారాయణరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో నాయిబ్రాహ్మణులకు ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం దేవాలయంలో పనిచేస్తున్న నాయి బ్రాహ్మణ చేతి వృత్తి దారులకు కనీస వేతనం రూ.25000 పెంచుతూ, దేవాలయ ఆలయం కమిటీలో బోర్డులో ఒక కమిటీ సభ్యుడిగా నాయి బ్రాహ్మణులను నియమించాలని చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకోవడం హర్షించదగ్గ విషయమన్నారు. అలాగే గత వైసీపీ ప్రభుత్వంలో పూర్తిగా నాయి బ్రాహ్మణులకు జగన్మోహన్ రెడ్డి అన్యాయం చేశారని నాయి బ్రాహ్మణులకు రావాల్సిన ఆదరణ పథకాన్ని అలాగే సబ్సిడీ కింద బ్యాంకుల ద్వారా గతంలో చంద్రబాబు నాయుడు అందించిన రుణాలను కూడా తీసివేశారని పేరుకు మాత్రం బీసీలకు కార్పొరేషన్ చైర్మన్లు పెట్టి ఒక్క రూపాయి కూడా నిధులు ఇవ్వకుండా పూర్తిగా బీసీలకు అన్యాయం చేసిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డిని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయి బ్రాహ్మణ కడప పార్లమెంటు అధ్యక్షులు గజ్జల గోవిందు, జమ్మలమడుగు నాయి బ్రాహ్మణ కమిటీ సభ్యులు, దేవగుడి సుబ్బరాయుడు, నరసయ్య మరియు కలవటాల చక్రపాణి, రెడ్డి బిర్రుసంతోష్ భాను, సుభహాన్, ఈశ్వర్ నాయక్ పార్థసారథి మధు, పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం

యర్రగుంట్ల మేజర్‌న్యూస్ : పట్టణంలోని శ్రీరాముల పేట ప్రాథమిక పాఠశాల నందు యర్రగుంట్ల జర్నలిస్ట్ యూనియన్,మల్లు ఫౌండేషన్, మన ఊరి కోసం టీం వారి సహకారంతో ఆదివారం వారితో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడమైనదని, గుండె సంబంధించిన ఈసీజీ 2డీ ఈకో మరియు షుగర్ బీపీ చెక్ అప్, స్త్రీ వ్యాధుల సంబంధించిన అన్ని రకాలైన వ్యాధులకు సంబంధించి ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 పరీక్షలు నిర్వహించబడునని, గుండెకు సంబంధించిన డాక్టర్ నవీద్ అహ్మద్, జనరల్ మెడిసిన్ సంబంధమైన డాక్టర్ త్రిసూల్ రెడ్డి, గైనాకాలజి డాక్టర్ భావన పరిశీలిస్తారని, లతా పాలి నర్సింగ్ హెూమ్ వారి కంటి నిప్పులు అయినా డాక్టర్ హరీష్ రెడ్డి చేత కంటి, శాస్త్ర చికిస్త్యాన్య పనులు కీర్తి రెడ్డి పరీక్షలు నిర్వహిస్తారని, ఈ అవకాశాన్ని పట్టణ, చుట్టూ ప్రక్కల గ్రామాల ప్రజలు విని యోగపరుచుకోవాలని యర్రగుంట్ల జర్నలిస్ట్ యూనియన్, మల్లు ఫౌండేషన్, మన ఊరి కోసం టీం అధ్యక్షులు ఉపాధ్యక్షులు గౌరవాధ్యక్షులు కోరారు.

## పండుగల పింఛన్ల పంపిణీ పేదల కళ్ళల్లో ఆనందం



బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్:గతంలో ఎన్నడూ లేనివిధంగా కూటమి ప్రభుత్వం పింఛన్ల లబ్ధిదారులకు ఒక్కరోజు ముందే పింఛన్లు పంపిణీ చేసే కార్యక్రమం శ్రీకారం చుట్టిందని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి పేర్కొన్నారు. ఒకటవ తేదీ రాకముందే 31వ తేదీ తెల్లవారుజామున ఇంటికి వెళ్లి తలుపుతట్టి పింఛన్లు పంపిణీ చేయడంతో పేదల కళ్ళల్లో ఆనందం కనబడిందని వారు అన్నారు. గ్రామాలలో సచివాలయం అధికారులు పంచాయతీ కార్యదర్శులు తదితరులు అధికారులు తెలుగు దేశం పార్టీ నాయకులు వెళ్లి వికలాంగుల రూ.6000 వితంతులు వృద్ధాప్య ఒం టరి మహిళలకు రూ.4000 పింఛన్లు పంపిణీ చేశారు. పింఛన్లు దారులు సీఎం చంద్రబాబు నాయుడుకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు ధన్యవాదాలు తెలిపారు.

## బాకరాపురంలోని వైయస్సార్ ఆడిటోరియంలో రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయండి



పులివెందుల అర్బన్ మేజర్‌న్యూస్: దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి వర్ధంతి పురస్కరించుకొని సెప్టెంబర్ రెండవ తేదీ నిర్వహించే రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప,మాజీ రాష్ట్ర సివిల్ సప్లై డైరెక్టర్ హాల్ గంగాధర్ రెడ్డి లు పిలుపునిచ్చారు .శనివారం స్థానిక వైయస్ మనోహర్ రెడ్డి నివాస ప్రాంగణంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి పురస్కరించుకొని మున్సిపాలి ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో బాకరాపురంలోని వైయస్సార్ ఆడిటోరియంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ రక్త దాన శిబిరానికి ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి,తొండూరు మండల వైకాపా ఇన్చార్జ్ వైయస్ మదన్ మోహన్ రెడ్డి, వైఎస్ అభిషేక రెడ్డి లు హాజరవుతారన్నారు .రక్తదాన శిబిరంలో రక్తదానం చేసి ప్రాణ దాతలుగా నిలవాలని వారు కోరారు. ఈ రక్తదాన శిబిరానికి ప్రజాప్రతినిధులు, యువతీ యువకులు, వైకాపా పార్టీ అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మెన్ హఫీజ్, దూదేకుల సంఘ మాజీ అధ్యక్షుడు రసూల్ వైకాపా నాయకులు దేరంగుల చంద్రమౌళి,మధుసూదన్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## పెండ్లి మరి మండలంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సుడిగాలి పర్యటన

(మొదటి పేజీ తరువాయి)



ఆయన పెండ్లిమర్రి మండలానికి చేరుకున్నట్టు తెలియగానే ప్రజలు పెద్ద ఎత్తున హాజరై ఘన స్వాగతం పలికారు జగన్మోహన్ రెడ్డి మాచనూర్ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మండల కన్వీనర్ చంద్ర రెడ్డి కుటుంబాన్ని పరామర్శించేందుకు అక్కడికి చేరుకొని చంద్ర రెడ్డి కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు అక్కడి నుండి బయలుదేరి గొందిపల్లికి చేరుకొని ఇటీవల వివాహం చేసుకున్న కడప మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ చంద్రహాసన్ రెడ్డి కుమార్తె ఆశ రెడ్డి శివారెడ్డి దంపతులను ఆశీర్వదించారు అక్కడి నుండి ఆయన పులివెందులకు తన నివాసానికి బయలుదేరి వెళ్లారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కమలాపురం మాజీ ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## గోపాల స్వామి కొండ లో భక్తులకు అన్నదానం చేసిన దున్నుతల రాజ గోపాల్ రెడ్డి



అట్లూరు, మేజర్ న్యూస్: అట్లూరు మండలం లంకమల అభయారణ్యంలోని గోపాలస్వామి కొండలో శ్రావణ మాసం లో భాగంగా ఆఖరి 4 వ శనివారం సందర్భంగా శ్రీ కొండ గోపాల స్వామి భక్తులకు కువైట్ ఎన్నారై మండల వైసిపి నాయకుడు దున్నుతుల బాలకృష్ణారెడ్డి బ్రదర్ రాజ గోపాల్ రెడ్డి భక్తులకు అన్నదానం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కూడా గోపాలస్వామి కొండలో పాల్గొనే భక్తులకు అన్నదానం చేయడం ఆనవాయితీగా వస్తోందని ఈ సంవత్సరం కూడా శ్రావణమాసంలో నాలుగు శనివారాలు భక్తులకు అన్నదానం చేయడం జరిగిందని ఆఖరి 4 వ శనివారం రోజున కాలినడకన వచ్చే భక్తులకు కొండ గోపాల స్వామి మోర కింద అన్నదాన కార్యక్రమాన్ని స్వామి భక్తులకు నిర్వహించామని ఆయన తెలిపారు అన్నదానం పుణ్య కార్యమన్నారు అన్నదానం చేయడం మహాభాగ్యమని ప్రతి ఏటా కూడా శ్రావణమాసంలో గోపాలస్వామి కొండలో పాల్గొనే భక్తులకు అన్నదానం చేయడం ఎంతో ఆనందం గా ఉందన్నారు ఈ సంవత్సరం శ్రావణమాసంలో నాలుగు శనివారాలు కలిపి గోపాలస్వామి కొండలో సుమారు 7000 మందికి స్వామివారి భక్తులకు అన్నదానం నిర్వహించామని, ఆకలితో ఉన్న వారికి అన్నం పెడితే దేవుని ఆశీస్సులు మెండుగా ఉంటాయని అన్నారు ఈ కార్యక్రమం లో పల్లెం వెంకట నర్సారెడ్డి, బోవిళ్ళ మదన్ మోహన్ రెడ్డి, బోవిళ్ళ గోవర్ధన్ రెడ్డి, దున్నుతుల వంశీకృష్ణారెడ్డి, నరసింహులు, ముని, సంటయ్య, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన రాముడు



పులివెందుల అర్బన్, మేజర్ న్యూస్ : పులివెందుల పురపాలక అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని పులివెందుల మున్సిపల్ కమిషనర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన రాముడు తెలిపారు. గతంలో మున్సిపల్ కమిషనర్‌గా పనిచేస్తున్న రమణారెడ్డిని విజయవాడ మున్సిపల్ ప్రధాన కార్యాలయానికి బదిలీ చేయగా ఆయన స్థానంలో కమలాపురం నగర పంచాయతీ కమిషనర్‌గా పని చేస్తున్న రాముడు పులివెందుల మున్సిపల్ కమిషనర్‌గా శనివారం బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన మాట్లాడుతూ నాయకులు, కౌన్సిలర్లు ప్రజలు, మున్సిపల్ ఉద్యోగులు, సిబ్బంది అందరి సహకారంతో పులివెందుల మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

## నా భూమి నాకు ఇప్పించండి

### రెండేళ్లుగా తిరుగుతున్నా రెవిన్యూ శాఖ పట్టించుకోలేదు

### బాధిత రైతు పుష్పరాజ్




కమలాపురం మేజర్‌న్యూస్ : కమలాపురం గ్రామ రెవిన్యూ పొలంలో సర్వే నెంబర్ 815/1బి లోని తనకు చెందిన 0.56 విస్తీర్ణం గల పొలాన్ని కబ్జా చేశారని బాధిత రైతు పుష్పరాజ్ తెలిపారు శనివారం స్థానిక తాసిల్దార్ కార్యాలయం వద్ద ఆయన విలేకరితో మాట్లాడుతూ కమలాపురం గ్రామ పొలంలో తనకు. 56 సెంట్లు స్థలం ఉందని ఆ స్థలాన్ని కొంతమంది ఆక్రమించారని ఈ విషయమై గత రెండు సంవత్సరాలుగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, ఆర్డిఓ, తహసిల్దార్ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న సమస్య పరిష్కారం కాలేదంటూ ఆవేదన చెందారు. ప్రభుత్వం మారిన తర్వాత ఇటీవల స్పందన కార్యక్రమంలో కలెక్టర్ కు అర్జీ పెట్టుకుంటే అక్కడ ఉన్న చెట్లను తొలగించి సర్వే చేయించాలని కలెక్టర్ తహసిల్దార్ ను ఆదేశించాడని పుష్పరాజ్ తెలిపారు. ఈరోజు తహసిల్దార్ శివరామిరెడ్డిని కలిస్తే కంపచెట్లు తొలగించడం తమ పని కాదని చెబుతున్నారని అది ప్రైవేట్ భూమి అని మీరూమీరూ చూసుకోవాలంటూ చెబుతున్నారని పుష్పరాజ్ అన్నారు.

# నిరుపేదలను ధనికులను చేయడమే ముఖ్యమంత్రి ఉద్దేశ్యం

## చమ్మర్తి జగన్ మోహన్ రాజు





సిద్ధవటం మేజర్ న్యూస్ సిద్ధవటం మండలం పెద్దపల్లి గ్రామపంచాయతీ భాకరాపేట గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం అవ్వ తాతలకు ప్రతినెలా అందిస్తున్న పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో శనివారం ఉదయం 5 గంటలకు టిడిపి రాజం పేట పార్లమెంటరీ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు పెన్షన్ పంపిణీ కార్య క్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షు లు శనివారపు మోహన్ రెడ్డి రాష్ట్ర బీసీ సెల్ కార్య నిర్వహణ కార్యదర్శి శ్రీని వాసులు నాయుడు మాజీ జెడ్పీటీసీ సభ్యులు చలమయ్య యాదవ్ గ్రామ సర్పంచ్ ప్రతినిధి తుర్ర ప్రతాప్ నాయుడు ఉప సర్పంచ్ ప్రతినిధి నాగం నరసింహారెడ్డి వీఆర్వో నాని పాల్గొన్నారు ఈ సందర్భంగా టీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు జగన్మోహన్‌రాజు మాట్లాడుతూ పేద ప్రజలపై చంద్రబాబుకు చిత్తశు ద్ధి ఉండబట్టే ఆగస్టు 31న అవ్వ తాతలకు దివ్యాంగులకు అర్హులైన వారందరికీ ఒకరోజు ముందే పింఛన్ పంపిణీ కార్యక్రమం చేశారని నిరుపేదలను ధనికులు చేయడమే మా కూటమి ప్రభుత్వం లక్ష్యమని ఆయన అన్నారు. మా ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు పేదలపై చిత్తశుద్ధి ఉంది కాబట్టే తెల్లవారక ముందే డోర్ కొట్టి అర్హులైన వారికి పింఛన్ అందిస్తున్నామని అధికారులు కూడా అంకితభావంతో పనిచేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం తరఫున ప్రతి ఉద్యోగి కి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు వంకర సుబ్బయ్య, కాడే రెడ్డయ్య, నరేంద్ర భూపతి నాయుడు, నరసింహులు, వెంకట్రామయ్య,శ్రీకాంత్ నాయు డు, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# మిట్స్ విద్యార్థులకు ఇంటర్నల్ హ్యాకథాన్

## హాజరైన సీటీఎస్ రిక్రూట్మెంట్ అండ్ హెచ్.ఆర్ చంద్రనాథ్ భట్ల



కురబలకోట,మేజర్ న్యూస్ : మదనపల్లె ఇనిస్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) ఇంటర్నల్ హ్యాకథాన్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బెంగళూరులోని కాంగ్నిజెంట్ టెక్నాలజీ సోలుషన్స్ (సీటీఎస్) రిక్రూట్మెంట్ అండ్‌హెచ్ ఆర్ – చంద్రనాథ్ భట్ల హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో టెక్నాలజీ నూతన ఆలోచ నలను పెంపొందిచడానికి ఇది ఒక మంచి అవకాశమన్నారు. స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ (ఎస్.ఐ.హెచ్) దైనందిన జీవితంలో ఎదురయ్యే కొన్ని ముఖ్యమైన సవాళ్లను పరిష్కరించడంలో విద్యార్థులను నిమగ్నం చేయడానికి రూపొందిం చబడిన ఒక ప్రధాన దేశవ్యాప్త కార్యక్రమని, ఇందులో ఎంతో మంది టెక్నికల్ విద్యార్థులు వారి ఆలోచనలు ఇతరులతో పంచుకుం టారని ఆయన అన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువ రాజ్ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ వారు ప్రపంచం లోనే అతి పెద్ద హ్యాకథాన్ ప్రతి సంవత్సరం నిర్వ హిస్తుందని,దీనికి భారత దేశంలోని ఇంజనీరింగ్ కళాశాలల నుంచి విద్యార్థులు పాల్గొంటారన్నారు. కృత్రిమ మేధస్సు,మెషిన్ లెర్నింగ్,డేటా సైన్స్ ఇంటర్నెట్ అఫ్ థింగ్స్ (ఐఒటి)తో సహా పలు డొమైన్‌లలో హ్యాకథాన్ సవాళ్ల ను పరిష్కరించడానికి కళాశాల విద్యార్థులు గ్రూపులుగా ఉండి సుమారు 80 టీంలు ఇందులో తమ ఆలోచనలను ప్రదర్శించారని, ఉత్తమ ప్రదర్శనలను మెయిన్ హ్యాకథాన్లలో పాల్గొంటారని ఆయన అన్నారు. కార్య క్రమంలో ట్రైనింగ్ అండ్ ప్లేసెమెంట్ డీన్ వేణు చౌదరి,సి.ఎస్.ఈ (ఏ.ఐ) విభాగాధిపతి డాక్టర్ చొక్కనాదన్ తదితరులు పాల్గొన్నారు.

# నిరాశ్రయులకు ఉమ్మడి ప్రభుత్వం అండ

## ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్



రైల్వేకోడూరు మేజర్ న్యూస్ ఆంధ్రప్రదేశ్‌లో నిరాశ్రయులకు ఉమ్మడి ప్రభుత్వం ఎంతో అండగా నిలిచిందని రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ అన్నారు. శనివారం రైల్వేకోడూరు మండలంలో కొత్త బజారు, ఉంగరాల నగర్‌లో ఆయన ముందస్తు పెన్షన్లలను నిరాశ్ర యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీలలో అంచెల అంచలగా ప్రజలకు అందజేస్తున్నదని ఆయన అన్నారు. గతంలో కేవలం బూటకపు మాటలతో కాలయాపన చేశారని ప్రస్తుత ప్రభుత్వం అన్నిటికీ దీటుగా చెప్పిన మాటకు కట్టుబడి ప్రజలకు పథకాలను అందజేస్తున్నదని ఆయన అన్నారు. పూర్తిస్థాయిలో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఉమ్మడి ప్రభుత్వం విజయవంతంగా పథకాలు అందజేయడంలో సఫలీకృతం అయిందని అన్నారు. ఓబులవారిపల్లె, చిట్వేలి, కోడూరు, పెనగలూరు మండలాలలో ప్రజా సంక్షేమ పథకాలను అందజేస్తున్నారని, గతంలో పిలిస్తే పలికే వారే లేరని ప్రస్తుతం సెల్ ఫోన్ల ద్వారా సమాచారం పోతే ముక్క కుటుంబం స్పందించి మేలు చేస్తున్నదని ఎమ్మెల్యే అరవ శ్రీధర్ అన్నారు. కార్యక్రమంలో కొప్పురపు అరవింద్, ఉంగరాల బ్రదర్స్, నార్జాల హేమ్‌రాజ్, ఆరవచిన్న, గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

# వితంతు పింఛనుకు నోచుకోని గిరిజనులకు.. బత్యాల నిధులతో పంపిణీ



రైల్వేకోడూరు, మేజర్ న్యూస్ రైల్వేకోడూరునియోజకవర్గం పెనగలూరు, కోడూరు, పుల్లంపేట, చిట్వేలి, ఓబులవారిపల్లి మండలాల్లోని పలు గిరిజన కాలనీలో నివసిస్తూ భర్తను కోల్పోయి ప్రభుత్వం నుంచి పింఛను మంజూరు కానీ గిరిజన వితంతువులకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజంపేట అసెంబ్లీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్సీ బత్యాల చెంగల్ రాయుడు తన సొంత నిధులతో ప్రతినెల ఒక్కొక్క ఎస్టి వితంతు మహిళకు రూ.1000ల చొప్పున బత్యాల భరోసా పింఛన్లను అందజేస్తూ వారిని ఆదుకుంటున్నారు. ప్రభుత్వం నుంచి పింఛన్లు మంజూరు అయ్యేంతవరకు సొంత నిధులతో పింఛన్లను అందజేస్తానని గట్టి భరోసా ఇచ్చారు. గిరిజన కాలనీలలో పర్యటించే సమయంలో ఆ కాలనీలకు సంబంధించిన కొందరు వితంతు మహిళలు బత్యాల వద్దకు వచ్చి భర్తను కోల్పోయి ప్రభుత్వం అందిం చే వితంతువు పింఛన్లకు తాము అర్హులమైనా వైకాపా ప్రభుత్వంలో పింఛన్లు ఇవ్వడం లేదని, ఎంతో మంది నాయకులు, అధికారుల వద్దకు వెళ్లి వేడుకున్నా ఎవరు కనిక రించ లేదని మొరపెట్టుకొని ఆవేదన వ్యక్తం చేయడంతో ఆయన ఇలా స్పం దించారు. నిమిషం కూడా ఆలస్యం చేయకుండా అప్పటికప్పుడే రైల్వే కోడూరు నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో గిరిజన కాలనీలో నివసిస్తున్న పింఛనుకు నోచుకోని వితంతువులు ఎంతమంది ఉన్నారో సర్వే చేయించి వారికి ప్రతి నెల ఒకటో తేదీ రాకముందే ఒకరోజు ముందుగా అంటే 30 ,31 వ తేదీలలో ఒక్కొక్కరికి రూ.1000ల చొప్పున సొంత నిధులతో బత్యాల భరోసా పింఛన్లను వారి ఇంటి వద్దకే వెళ్లి అందజేస్తూ వారిని ఆదుకుంటున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను కలిసినప్పుడు ఈ విషయాన్ని చంద్రబాబుకు బత్యాల స్వయంగా వివరించారు. చంద్రబాబు కూడా బత్యాల ఆలోచన భలే ఉందని ప్రత్యేకంగా అప్పుడు అభినందించారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం కూడా బత్యాల మాదిరిగానే ఒకటో తేదీకి ఒకరోజు ముందుగానే లబ్ధిదారులకు పింఛన్లను అందజేయడానికి శ్రీకారం చుట్టడంతో బత్యాల వర్గీయులు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వారి వదనాల్లో ఆనందం వెల్లి విరుస్తోంది.

# ముక్కా సాయి వికాస్ రెడ్డి ఆధ్వర్యంలో పెన్షన్ పంపిణీ



పుల్లంపేట, మేజర్ న్యూస్ రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి తనయుడు ముక్కా సాయి వికాస్ రెడ్డి పుల్లంపేట మండలం రెడ్డిపల్లి పేట, టీ కమ్మపల్లి గ్రామపంచాయతీలలో ఎన్‌టిఆర్ భరోసా పింఛను కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా సాయి వికాస్ రెడ్డి మాట్లాడుతూ సెప్టెంబర్ నెల 1వ తేదీ ఆదివారం కావడంతో పింఛనుదారులకు ఇబ్బంది లేకుండా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చొరవ తీసుకొని ఈనెల 31వ తేదీ పింఛన్ పంపిణీ కార్య క్రమం మునుపు ఎప్పుడూ లేని విధంగా పంపిణీ చేయడం సంతోషకరమైన విషయం అన్నారు. మండలంలో అర్హులైన కొత్త పెన్షన్‌దారులును గుర్తించి పింఛను వచ్చేటట్లు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రెడ్డి పల్లి పేట గ్రామస్తులు రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి రూపానంద రెడ్డి కి, ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్‌కి, సాయివికాస్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియ జేశారు. కార్యక్రమంలో పుల్లంపేట మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు కాపెర్ల చంద్రశేఖర్ నాయుడు, భూత్ ఇంచార్జ్ నరసాపురం సుబ్బన్న, బత్తిన వేణు గోపాల్ రెడ్డి, పోలుప్రేమకుమార్, నరసాపురం శివాజీ, రొంపిచర్ల పెంచలయ్య, నంద్యాల గోపినాథ్ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గుండె నొప్పికి ఉచితంగా ఇంజక్షన్లు




రాజంపేట మేజర్ న్యూస్ : గుండె నొప్పి వస్తే క్షేత్రస్థాయి నుంచి సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిందని డి.ఎస్. హెచ్ రాజంపేట ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ పి.వి నాగేశ్వరాజు తెలిపారు. రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి ఇప్పటివరకు 14 మంది గుండె నొప్పితో వస్తే వారందరికీ ఇంజక్షన్లు వేసి చికిత్సలు చేశామని తెలిపారు. రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో గుండెనొప్పికి ఉచితంగా ఇంజక్షన్లు వేస్తారనే ప్రచారం కల్పిస్తున్నామని అన్నారు.

# ఇంటి వద్దకే ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ

బి. కొత్తకోట, మేజర్ న్యూస్ : బి. కొత్తకోట మండలంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను శనివారం అధికారులు, టీడీపీ నాయకులు లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి పింఛన్లను అందజేశారు. బి కొత్తకోట మండలంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు 97 శాతం పంపిణీ చేసినట్లు ఎంపీడీవో శంకరయ్య తెలిపారు. మండలంలోని మొటుకుపల్లి పంచాయతీలో టీడీపీ రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి మొటుకు శివ, వీఆర్వో వెంకటేష్, ఆధ్వర్యంలో ఆరిమానిపంట, పులుసు మానిపెంట, మొటుకుపల్లి, బద్ధిపల్లి, చిన్నపల్లి, ముడివారిపల్లి లో లబ్ధిదారులకు పింఛన్ పంపిణీ చేశారు. బి కొత్త కోట నగర పంచాయతీ పరిధిలోని దర్గావీధి, సంత బజారు, సింహం వీధిలో టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి ఎండి మస్తాన్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ సరోజ్ భాషా, టిడిపి నాయకులు సుకుమార్, ఖాదర్ బాషా, ఇమాం సాబ్, ఇంటింటికి వెళ్లి పింఛన్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ సెమీఉల్లా, అధికారులు, సచి వాలయ సిబ్బంది, టీడీపీ నాయకులు, కార్యకర్తలుపాల్గొన్నారు.



## సంక్షేమాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

**టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి**



వేంపల్లె మేజర్‌న్యూస్: పేద ప్రజల సంక్షేమాభివృద్ధి సిఎం చంద్రబాబు తోనే సాధ్యమని టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి అన్నారు. శనివారం సామాజిక పెన్షన్ పంపిణీ కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. అనంతరం లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వం కంటే చంద్రబాబు మెరుగైన పాలన అందిస్తున్నట్లు తెలిపారు. 1వ తేదీ శెలవు కావడంతో ఒక రోజు ముందే ఆయా లబ్ధిదారులకు పెన్షన్ లు పంపిణీ చేయడం ద్వారా హర్షం వ్యక్తమవుతోందన్నారు. అలాగే టిడిపి సీనియర్ నేత మహమ్మద్ షబ్బీర్ లబ్ధిదారులకు సామాజిక పెన్షన్ లు పంపిణీ చేశారు. మండలంలోని ఆయా ప్రాంతాల్లో టిడిపి నాయకులు, సచివాలయ ఉద్యోగులు లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ఉపాధ్యక్షుడు పసుపులేటి వీరభద్ర, వేమా కుమార్, దక్కారమేష్, మడక శ్రీను, షరీఫ్, ఇలియాస్, భాస్కర్, ఆంజనేయులు, హబీబ్, బిజెపి నాయకులు గాలి హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా ట్రూ క్రిస్టియన్ కౌన్సిల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరాశ్రయులకు ఆహారము పంపిణీ



కలసపాడు మేజర్‌న్యూస్:మండలంలోని చెన్నారెడ్డి పల్లె గ్రామ సమీపం లోని సిబిటి పోరుమామిళ్ల క్రైస్ట్ చర్చ్ వారి ఆధ్వర్యంలో ఆల్ ఇండియా ట్రూ క్రిస్టియన్ కౌన్సిల్ ట్రస్ట్ కడప డిస్ట్రిక్ ఉమెన్స్ కమిటీ వారు కలసపాడు మండలంలో చెన్నారెడ్డి పల్లె గ్రామ సమీపంలో నిరాశ్రయులకు ఆహారము పంపిణీ చేశారు. దీనికి స్ఫూర్తి ఏసుక్రీస్తు వారు చూపిన ప్రేమ, ఆయన పలికిన మాటలు, మాకు నేర్పించి నేర్పిస్తున్న ఆల్ ఇండియా ట్రూ క్రిస్టియన్ కౌన్సిల్ ట్రస్ట్ చైర్మన్ డైరెక్టర్ జయశాలి . పి.డి. సుందర్ రావు మాకు స్ఫూర్తి అని ఏపీ స్టేట్ ఏఐటిసిసి ఉమెన్స్ ప్రెసిడెంట్ విజయలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబిటి జమ్మలమడుగు ప్రిన్సిపల్ రాజేంద్ర, కడప డిస్ట్రిక్ ఏఐటీసీసీ ప్రెసిడెంట్ సుమతి, సభ్యులు సౌమ్య, వనజ, కోఆర్డినేటర్ శివయ్య, కోఆర్డినేటర్ నరేంద్ర, కిషోర్, పౌలు, చెన్నయ్య పాల్గొన్నారు.

## గండి దర్శనానికి వెళ్ళిన భక్తులకు అన్నదానం



వేంపల్లె, మేజర్‌న్యూస్: గండి వీరాంజనేయ స్వామి దర్శనానికి వెళ్లే భక్తుల కోసం అన్నదానం ఏర్పాటు చేశారు. శ్రావణమాసం 4వ శనివారం సందర్భంగా స్థానిక శ్రీసాయి రజిత గ్యాస్ ఏజెన్సీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శ్రావణమాస ఉత్సవాల్లో భాగంగా ప్రతి ఏడాది నాలుగో శనివారం మాజీ సర్పంచ్ లు రామచంద్రారెడ్డి, రాధికరెడ్డి ల జ్ఞాపకార్థం భక్తులకు అన్నదానం నిర్వహిస్తున్నట్లు గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు వెల్లడించారు. జడ్పీటీసీ రవికుమార్ రెడ్డి, వైకాపా కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డి లు పాల్గొని భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ షబ్బీర్ వలి, నాయకులు రామచంద్రారెడ్డి, రామగంగిరెడ్డి, మునీర్, షేక్షావలి, ఆర్ఎల్వీ ప్రసాద్ రెడ్డి, నిసార్ బాషా, రాజగోపాల్ రెడ్డి, ముత్యాల రమేష్, అంజి, బండల షకూర్, మధు, ఎంపిటిసిలు కటిక చంద్రశేఖర్, హబిబుల్లా, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మూడోసారి వాయిదా పడ్డ విద్యా కమిటీ చైర్మన్ ఎన్నిక



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల మండలం ముసల్ రెడ్డివల్లె గ్రామపంచాయతీ పరిధిలోని సిద్దనకచ్చాయపల్లె ప్రాథమిక పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ ఎన్నిక శనివారం మూడోసారి అధికారులు వాయిదా వేశారు. గతంలో రెండు దఫాలు వాయిదా వేసిన విషయం అందరికీ తెలిసిందే. ఈ పాఠశాలలో 13 మంది విద్యార్థులు ఉన్నారు. పాఠశాల విద్యా కమిటీలో మొదట తల్లిదండ్రులను సభ్యులుగా ఎన్నుకోవడం జరుగుతుంది. అనంతరం వీరిలో ఒకరు చైర్మన్ మరొకరు వైస్ చైర్మన్ గా మిగిలిన వారు కమిటీ సభ్యులుగా ఎన్నుకుంటారు. ప్రస్తుతం ఈ పాఠశాలలో 13 మంది సభ్యులు ఉన్నారు. వీరిలో వైఎస్సార్సీపీకి ఏడుగురు, టిడిపికి ఆరుగురు మద్దతుదారులు ఉన్నారు. ప్రస్తుతము తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండడంవల్ల ఎలాగైనా చైర్మన్ పదవి తమ పార్టీకి చెందిన వారికే దక్కాలని పట్టుదలతో ఉన్నారు. దీనిపై సీఎంట కేశవరెడ్డి వివరణ కోరగా విద్యార్థుల తల్లిదండ్రులకు చైర్మన్ ఎన్నిక గురించి ముందే నోటీసులు ఇచ్చామని, వారు నిర్ణీత సమయంలో ఎన్నికలకు రాకపోవడం వల్ల వాయిదా వేస్తున్నామని తెలిపారు. అలాగే ప్రధాన ఉపాధ్యాయుడు మాట్లాడుతూ కోరం లేకపోవడం వల్ల ఎన్నికలను వాయిదా వేస్తున్నట్లు తెలిపారు. బద్వేల్ సిఐ, పోరుమామిళ్ల, కలసపాడు, కాశినాయన ,బి కోడూరు ఎస్సైలు కొండారెడ్డి, చిరంజీవి ,హనుమంతు ఏఎస్ఐ మూర్తి మరియు పోలీస్ సిబ్బంది ఎన్నికలలో ఎలాంటి ఘర్షణలు జరగకుండా గట్టి బందోబస్తు నిర్వహించారు.

## అట్లూరులో సామాజిక పించన్ల పంపిణీ విజయవంతం



అట్లూరు, మేజర్ న్యూస్: అట్లూరు మండలంలో సెప్టెంబర్ నెలకు సంబంధించి ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీని శనివారం తెల్లవారకముందే ఉదయం ఐదు గంటల నుంచే సచివాలయ సిబ్బంది ప్రారంభించారు పింఛన్ల పండగ ఒకరోజు ముందే వచ్చిందంటూ అవ్వ తాత లు , వికలాంగులు ఆనందం వ్యక్తం చేశారు అట్లూరుమండల పరిధిలోని అట్లూరు క్రాస్ రోడ్ లో తెలుగుదేశం పార్టీ నాయకులు పరమేష్ యాదవ్ , ఈశ్వర్ రెడ్డి లు సచివాలయ సిబ్బందితో కలిసి పెన్షన్ దారులకు పెన్షన్ ను అందజేశారు సచివాలయ సిబ్బంది డిజిటల్ అసిస్టెంట్, చంద్రిక, మహిళా పోలీస్ విజయ లచే పెన్షన్ పంపిణీ చేశారు ఆగస్టు నెలలో రెండు సార్లు ఫించన్లు పంపిణీ చేసిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడు కే దక్కుతుందని తెలుగుదేశం నాయకులు కొనియాడారు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా పింఛన్లు పంపిణీ చేయడంతో వృద్ధులు ,వికలాంగులు, వితంతువులు హర్షం వ్యక్తం చేశారు అట్లూరు మండలంలో శనివారం పండుగ వాతావరణం నెలకొంది

## కడపలో కమిషనర్ వైఓ నందన్ మార్కింగ్ విజిట్



కడప కార్పొరేషన్, మేజర్ న్యూస్ : కడప నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ. నందన్ శనివారం మార్నింగ్ విజిట్‌లో భాగంగా 23, 26, 27 డివిజన్లలో ఆల్మాసపేట జంక్షన్, మార్కెట్ యార్డ్ జంక్షన్, గౌస్ నగర్ పరిసర ప్రాంతాల్లో డ్రైన్స్ మరియు రోడ్స్‌ను పరిశీలించారు. ఆల్మాసపేట నందు జంక్షన్ యొక్క కాంట్రాక్టర్‌తో మాట్లాడి, పనులను చివరి దశలో పూర్తిచేయాలని సూచనలు ఇచ్చారు. జంక్షన్‌లో లైటింగ్ ఏర్పాటుపై ఇంజనీరింగ్ అధికారులతో చర్చించారు. మార్కెట్ యార్డ్ జంక్షన్ పనులను వెంటనే ప్రారంభించేందుకు కాంట్రాక్టర్ మరియు ఆర్.బి శాఖ అధికారులకు సూచనలు ఇచ్చారు. కోటిరెడ్డి జంక్షన్ వద్ద కమిషనర్ గారు సంబంధిత ఇంజనీరింగ్ విభాగ అధికారులతో కలిసి ఫ్రెంచ్ ఏర్పాటుపై చర్చించి, స్టామ్ వాటర్ డ్రైన్‌లో వర్షపు నీరు కలిసే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. స్టేట్ గెస్ట్ హౌస్ ముందు ఉన్న డ్రైన్‌లో అధిక మొత్తంలో చెత్తను గమనించి, సంబంధిత శానిటేషన్ సిబ్బందిని పిలిపించి డ్రైన్ శుభ్రం చేయించారు. డ్రైన్స్ పరిశీలన సమయంలో కమిషనర్ గారు, ఆ ప్రదేశాల్లోని లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలకుండ ఉండకుండా డ్రైన్స్ మెరుగుపరచాలని శానిటేషన్ మరియు ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. గౌస్ నగర్‌లో ఇళ్ల మధ్య డ్రైన్ బ్లాకేజ్ తొలగించాలని మలేరియా సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వైఓ నందన్, అడిషనల్ కమిషనర్ కే.రాకేష్ చంద్రం, సానిటరీ ఇన్స్పెక్టర్ సునీల్, నగర పాలక సిబ్బంది పాల్గొన్నారు.

## వసతి గృహాల్లోని విద్యార్థినిలకు రక్షణ కల్పించాలి




ఖాజీపేట, మేజర్‌న్యూస్ : కడప జిల్లా మైదుకూరు నియోజకవర్గం పరిధిలోని ఖాజీపేట మండలంలో ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర కృష్ణాజిల్లా గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీలో జరిగిన ఘటనపై శనివారం రోజున ఎస్.ఎఫ్.ఐనాయకులు జిల్లా కమిటీ సభ్యులు అభినయ్ కుమార్ నాగేంద్ర బాలరాజు ఆధ్వర్యంలో నిరసనలు తెలియజేశారు అనంతరం ఎస్.ఎఫ్.ఐ నాయకులు మాట్లాడుతూ కృష్ణాజిల్లా గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజ్ లో రహస్యంగా సిసి కెమెరాలు ఏర్పాటు చేసి 300 మంది విద్యార్థినీల స్నానపు వీడియోలను అమ్ముకోవడం జరిగిందని కావున ఇంజనీరింగ్ కాలేజీ యాజమాన్యంపై తక్షణమే చర్యలు తీసుకో ని వసతి గృహాల్లోని మహిళలకు రక్షణ కల్పించాలని నిరసనలు తెలియజేస్తున్నామన్నారు వసతి గృహాల్లోని విద్యార్థినిలకు న్యాయం జరగని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## జగన్‌కు అడుగడుగునా ఘన స్వాగతం

వేంపల్లె మేజర్ న్యూస్: మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అడుగడుగునా ఘన స్వాగతం పలికారు. మూడు రోజుల జిల్లా పర్యటనలో భాగంగా శనివారం బెంగళూరు నుంచి కడపకు మాజీ సిఎం వైఎస్ జగన్ చేరుకున్నారు. అనంతరం రోడ్డు మార్గాన బయలుదేరి పులివెందులకు చేరారు. ఇందులో భాగంగా వేంపల్లెలోని హనుమాన్ జంక్షన్ వద్ద వైఎస్సార్‌సిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున జననీరాజనం పలికారు. మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకులకు, కార్యకర్తలకు అభివాదం తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం మాజీ చైర్మన్ కురాకుల వెంకటేష్, ఎంపిటిసి భారతి, నాయకులు అంజి, గణేష్, కమతం రాజా తదితరులు పాల్గొన్నారు.

# రాజంపేట ఎడ్యుకేషన్ డివిజన్ కార్యాలయాన్ని వినియోగంలోకి తేవాలి: యుటియఫ్



రాజంపేట, మేజర్ న్యూస్ రాష్ట్రంలోని 53 ఎడ్యుకేషన్ డివిజన్లను 74 డివిజన్లు గా మార్పు చేస్తూ విద్యా శాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ఇందులో భాగంగా రెవెన్యూ డివిజన్ కేంద్రమైన రాజంపేట ను కూడా ఎడ్యుకేషన్ డివిజన్‌గా పేర్కొంటూ 9 మండలాలను కలిపి ప్రకటించారు. అయితే ఏడాది గడిచినప్పటికీ డివిజన్ విద్యా శాఖ కార్యాలయం తలుపులు తెరుచుకోలేదు. ఉప విద్యా శాఖాధికారి గానీ సిబ్బంది గానీ ఈ కార్యాలయం లో లేకపోవడం వల్ల డివిజన్ కేంద్రం ఏర్పాటు చేసిన ప్రయోజనం లేకుండా పోయింది. మదనపల్లి ఉప విద్యాశాఖాధికారిని అదనపు బాధ్యతలతో రాజంపేట కు కేటాయించినట్లు సామాజిక మాధ్యమం ద్వారా సమాచారం. పాఠశాలల సమస్యలు, పర్యవేక్షణ, విద్యా శాఖ కార్యక్రమాలు అమలు మరియు ప్రధానోపాధ్యాయులకు సంబంధించిన సర్వీసు విషయాలు పరిష్కారం కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. నేటికీ ఈ డివిజన్ పరిధిలోని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు వివిధ రకాల పనుల నిమిత్తం జిల్లా కేంద్రం పైనే ఆధారపడవలసి రావడం వల్ల తీవ్ర జాప్యం జరుగుతోంది. కావున విద్యా శాఖ అధికారులు వెంటనే స్పందించి రాజంపేట డివిజన్ విద్యా శాఖ కేంద్రం పని చేసేలా చర్యలు తీసుకోవాలని యుటియఫ్ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు హరి ప్రసాద్ డిమాండ్ చేశారు. గతంలో రాజంపేటలోని డివిజన్ విద్యా వనరుల కేంద్రంలో కొందరు అధికారులు విద్యా శాఖ పరిపాలన చేపట్టారు. పూర్వ జిల్లా విద్యాశాఖాధికారి రాఘవ రెడ్డి హయాంలో ఈ కేంద్రాన్ని డిఇఓ క్యాంపు కార్యాలయం గా మార్పు చేసినప్పటికీ ఇక్కడ కార్యకలాపాలు నిర్వహించలేదు. నిరుపయోగంగా వున్న డిఆర్సి భవనాన్ని డివిజన్ లోని ఉపాధ్యాయులకు సౌలభ్యం కలిగేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని యుటియఫ్ రాష్ట్ర కౌన్సిలర్ చెంగల్ రాజు, జిల్లా కార్యదర్శి వెంకట సుబ్బయ్య, ఆడిట్ కమిటీ సభ్యులు రమణయ్య, నాయకులు పాపయ్య, శ్రీనివాసులు, సాంబశివరావు, నరసింహా రావు,రఫి, శివ కుమార్, వెంకట సుబ్బయ్య, విశ్వనాథ్, వేణుగోపాల్ , మల్లి కార్జున తదితరులు కోరారు.

# ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ పై అవగాహన సదస్సు



రాజంపేట రూరల్, మేజర్ న్యూస్ అన్నమాచార్య యూని వర్సి టీ, రాజంపేట నందు ఆర్టిఫి షియల్ ఇంటలిజెన్స్ అండ్ మిషన్ లర్నింగ్ పై మూడు రోజులపాటు వర్క్ షాప్ జరిగింది. ఈ వర్క్ షాప్ శనివారంతో ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ట్రైనర్స్, స్కైడ్ టెక్నాలజీస్ నుంచి స్నేహ లతా రెడ్డి, దినేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు డేటా సైన్స్ మిషన్ లర్నింగ్ ద్వారా ఆర్టిఫిషియల్ ఇంటలి జెన్స్ ప్రస్తుత తరణంలో ఎలా అభివృద్ధి చెందుతుందో క్లుప్తంగా వివరించారు. డేటా సైన్స్‌తో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ టూల్స్‌ను ఉపయోగించి విద్యార్థుల చేత ప్రాక్టికల్‌గా చేయించారు. ఈ సదస్సులో వ్యవసాయంలో మొక్కల ఆరో గ్యం, వాతావం˘ణం, డిజిటల్ సమాచారం నిర్వహణ, బ్యాంకింగ్ అప్లికేషన్, డేటా స్టోరేజ్ వంటి అనువర్తనాలు ద్వారా ఎలా అభివృద్ధి చేయాలో వివరిం చారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ఎంవి నారా యణ, వైస్ చైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి, ఏఐడీఎస్ హెచ్ఓడీ డాక్టర్ పి పణీంద్ర కుమార్ రెడ్డి, కో-ఆర్డినేటర్ బి వెంకటేశు గౌడ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# 4న ఉరుసు మహోత్సవాన్ని విజయవంతం చేయండి

రైల్వే కోడూరు మేజర్ న్యూస్ రైల్వేకోడూరు నియోజకవర్గంలోని కుక్కల దొడ్డి సమీపంలో ఉన్న పీర్ ఎకా మిర్ హజరత్ సర్వరుద్దిన్ ఉరుసు ఉత్సవాన్ని ఈ నెల 4 న నిర్వహిస్తున్నట్లు షేక్ అక్బర్ బాషా, కమిటీ మెంబర్స్ షేక్ జహంగీర్ భాష లు తెలిపారు. ఉరుసుకు వెంకటగిరి తిరుపతి, కడప, నందలూరు, చిట్వేలి తదితర ప్రాంతాల నుండి వందలాదిమంది తరలి వస్తారని తెలిపారు. ముఖ్యంగా ఉమ్మడి జిల్లా సరిహద్దు ప్రాంతంలోని కుక్కల దొడ్డి నందు ఏర్పాట్లు పూర్తి చేశామని జహంగీర్ భాష తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ రాజకీయ నాయకులు, ముస్లిం మత పెద్దలు పాల్గొంటారని వారు వివరించారు.

# పెన్షన్ అందిన వేళ లబ్ధిదారుల్లో ఆనంద హేళ



మదనపల్లె,మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్డిఏ కూటమి ప్రభు త్వం పెంచిన ఎన్టిఆర్ భరోసా పింఛన్లు ద్వారా ప్రతి వృద్ధాప్య, వికలాంగులు, వితంతు కుటుంబాలకు ఆదుకోవడం జరుగుతోందని టిడిపి ఎస్సీ సెల్ నియోజకవర్గం అధ్యక్షులు చుక్కా విజయ్ కుమార్,రూరల్ మండలం ప్రధాన కార్యదర్శి కత్తి లక్ష్మన్నలు పేర్కొన్నారు. ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆదేశాల మేరకు శనివారం మదనపల్లి మండలం బసినికొండ-1,రామాచార్లపల్లి గ్రామ పంచాయతీలలో టిడిపి నాయకులు,కార్యకర్తలతో కలిసి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు ఒకటవ తారీఖున పెన్షన్ల పంపిణీ చేయడం జరుగుతోందని తద్వారా లబ్ధిదారుల కుటుంబాలకు సంపూర్ణ భరోసా కలిగించడం జరిగిందన్నారు. ఒకటవ తేదీ సెలవు రోజు కావడం చేత ఒక్కరోజు ముందుగానే పింఛన్లు పంపిణి చేసిన చరిత్ర కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. మొదటి రోజే పూర్తిస్థాయిలో అందరికి అందజేయడం జరుగుతోందని వెల్లడించారు.

# ఈరపు సుబ్బరాయుడు పదవి విరమణ

ఓబులవారిపల్లి మేజర్ న్యూస్: బిపి రాజు పల్లె జిల్లా ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వీరప్ప సుబ్బరాయుడు పదవి విరమణ దినోత్సవాన్ని సర్పంచ్ నరేంద్ర వర్మ ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు ఘనంగా వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో చిన్నారులు టెన్త్ క్లాస్ ఎయిత్ క్లాస్ విద్యార్థులు చేసిన దాండియా నృత్యాలు వివిధ భాషల నృత్యాలు వీక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి ఈ సందర్భంగా ఎంఈఓ రెడ్డయ్య మాట్లాడుతూ క్రమశిక్షణ ఆధ్యాత్మికతకు మారిపేరైన సీనియర్ ప్రధానోపాధ్యాయులు పదవీ విరమణ ఒకవైపు సంతోషాన్ని మరొకవైపు బాధను మిగిల్చిందన్నారు బీపీ రాచపల్లి గ్రామంలో ని పాఠశాలలో విద్యాభ్యాసం చేసి మళ్లీ అదే పాఠశాలలో విద్యార్థులకు విద్యను అందించి ప్రధానోపాధ్యాయుడిగా విధులు నిర్వహించి రిటైర్మెంట్ తీసుకోవడం అరుదైన సంఘటనని కొనిఆడారు కార్యక్రమంలో ఎంఈఓ రెడ్డయ్య రైల్వే కోడూరు ఎంఈఓ 2 సుందర బాబు సర్పంచ్ నరేంద్ర వర్మ బోటు మీద పల్లి సర్పంచ్ వీరపు వెంకటయ్య నాయుడు ఉపాధ్యాయ సంఘ నాయకులు ఆదినారాయణ రెడ్డి ఇంగ్లీష్ టీచర్ ఉదయ్ శ్రీనివాసులు రెడ్డి శంకర్‌రాజు హెచ్ఎం మస్తాన్ వీరపు సుబ్బరాయుడు సతీమణి కుటుంబ సభ్యులు సుగుణమ్మ కరుణ కుమారి నిపుణ శ్రీ తేజేశ్వరరావు రవీంద్ర నాయుడు సుబ్బరాయుడు పాల్గొన్నారు విద్యార్థుల తల్లిదండ్రులు ఏపీఎస్పీడీసీ చంద్ర పాల్గొన్నారు

# పోలీసులు స్టేషన్ తనిఖీ చేసిన డిఎస్‌పి కొండయ్య నాయుడు



పెద్దమాండ్యం మేజర్ న్యూస్: మండలములోని పోలీసు స్టేషన్ ను మదనపల్లి డిఎస్‌పి కొండయ్య నాయుడు శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పలురికార్డులు తనిఖీ పరిశీలించి సిబ్బందికి చూచనలు ఇచ్చారు, ఏమైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకొని రావాలని తెలి పారు ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చిన వర విక్రమ ప్రసాద్



మదనపల్లె టౌన్, మేజర్ న్యూస్ : ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చిన వ్యక్తి వర విక్రమ ప్రసాద్ అని ఉపాధ్యాయులు, టిడిపి నాయకులు కొనియాడారు. మదన పల్లి పట్టణం, నీరుగట్టువారిపల్లె వివేకానంద మున్సిపల్ హైస్కూల్ నందు 32 సంవత్సరాల పాటు భౌతికశాస్త్ర ఉపాధ్యాయుడి వర విక్రమ ప్రసాద్ శనివారం పదవీవిరమణ చేశారు. అభినందన సభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి పాఠశాల కమిటీ చైర్మన్ భోజనపు వెంకట భాగ్యలక్ష్మి,వార్డు ఇంచార్జ్,టిడిపి చేనేత విభాగం రాష్ట్ర నాయకులు బొమ్మిశెట్టి పురుషోత్తం,టిడిపి నాయకులు యర్రబెల్లి వెంకట రమణా రెడ్డి, రాటకొండ శ్రీనివాసులు నాయుడు,హెడ్మాస్టర్ గుండ్లపల్లి రాజేంద్ర బాబు, వార్డ్ కౌన్సిలర్ శివయ్య తోటి ఉపాధ్యాయులు, విద్యార్థులు హాజరయ్యారు.

# వైష్ణవ ఆలయంలో ప్రత్యేక పూజలు



పెద్దమండ్యం మేజర్ న్యూస్: మండ లములోని వైష్ణవ ఆలయాల్లో శ్రావణ మాసం చివరి శనివారం సందర్భంగా ప్రతేక పూజలు నిర్వహించారు, ఈ సందర్భంగా పెద్దమండ్యం లో శ్రీ కోదం డ రామాలయంలోను, కుషావతి నది తూర్పు తిరనావెలచిన శ్రీ అభయ ఆంజనేయ స్వామికి నాగవల్లితో అలంకరణ చేచి, అనంతరం అభిషేకం నిర్వహించారు, బిక్కావాండ్లపల్లిలో శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం లో పాపేపల్లి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయాల్లో, కలి చర్ల, వెలిగల్లు, ముసలికుంట పంచాయతీలలో రామాలా యాల్లో, స్వామి వారిని అమ్మవారిని వివిధ పుష్పలతో అలంకరణ చేచి వేదమంత్రాలతో పూజ లు చెచారు, శని త్రయెదశి సందర్భంగా పెద్దమాండ్యం శ్రీ భవాని శంకర్ ఆలయంలో శివునికి, నవగ్రాలకు అభిషేకం నిర్వహించారు, అనంతరం, భక్తులకు, అన్నదానం, ప్రసా దం పంపిణి చెచారు, కార్యక్రమంలో ఆలయ అర్చకులు మణికంఠ శర్మ, పవనకుమార్ స్వామి, విష్ణు భార్గవ స్వామి పాల్గొన్నారు.

# కోరం లేకుండానే ఎన్నికలు

పెద్దమాండ్యం మేజర్ న్యూస్: శనివారం నిర్వహించిన మోడల్ స్కూల్ కమిటీ ఎన్నికలు కోరం లేకుండా నిర్వహించారు అని విద్యార్థుల తల్లితండ్రులు రమేష్,శ్రీనివాసులు, రాణికుమార్ నాయుడు, నాగేశ్వమ్మ విలేకర్ల సమావేశం లో ఆరోపించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ 10 తరగతిలో 47మందికికోరం ఉండవలచి ఉండగా 30మాత్రం ఉన్నారు అని, 6 నుండి 8 తరగతులలో విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానిక అధికారులు ఏకపక్షంగా వేవరించారు అని వారు అని, నకిలీ సంతకాలు చేచినట్లు వారు ఆరోపించారు

# విద్యాలయాల్లో సరస్వతి దేవి విగ్రహ ప్రతిష్ట శుభదాయకం : ఎంఇఓ



రామాపురం మేజర్ న్యూస్: మండలంలోని గోపగుడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో శనివారం సరస్వతి దేవి విగ్రహాన్ని ప్రతిష్టించడం శుభదాయ క మని ఎంఈఓ రామకృష్ణుడు అన్నారు అదే గ్రామానికి చెందిన ఎల్ఐసి లో పనిచేస్తూ ఇటీవలే పదవి విరమణ పొందిన చెన్రాయుడు సరస్వతి దేవి విగ్రహాన్ని పాఠశాలకు వితరణ చేయడం పట్ల ఆయనను అభినందించారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ఎండి ఇలియాజ్ అహ్మద్ ఉపాధ్యాయ బృందం గ్రామస్తులు కలిసి విగ్రహ ప్రతిష్టకు కృషి చేయడం ఆనందదాయకమని అన్నారు కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బి బసయ్య బలరాం గ్రామస్తులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# చెట్లతోనే మానవుని మనుగడ సాధ్యం



కలికిరి మేజర్ న్యూస్ : చెట్లతోనే మానవుని మనుగడ సాధ్యమవుతుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ అరుంధతి అన్నారు. శనివారం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల అంగన్వాడి కేంద్రాలలో ఐసిడిఎస్ సూపర్వైజర్ అరుంధతి ఆధ్వర్యంలో తల్లి పేరు మీద ఒక చెట్టు కార్యక్రమం నిర్వహించారు. అంగన్వాడి కేంద్రాల వద్ద ఒక్కొక్కరు ఒక చెట్టు నాటారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ మాట్లాడుతూ మానవాళికి చెట్లు ప్రధాన ఆధారమని, చెట్ల ద్వారానే ప్రకృతి మానవుల అను కూలంగా మారు తుందని, అందువలన ప్రతి ఒక్కరు చెట్లు నాటి ప్రకృతిని, మానవాళిని కాపాడు కోవాలని అన్నారు. కార్యక్రమంలో అంగన్వాడి కార్య కర్తలు, హెల్పర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి

బి. కొత్తకోట, మేజర్ న్యూస్ : సీఎం నారా చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్ర అభివృద్ధి, అర్హులందరికీ సంక్షేమం అందుతాయని టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి పర్వీన్ తాజ్ పేర్కొన్నారు. శనివారం కోటావురు గ్రామ పంచాయతీ కాండ్ల మడుగు క్రాస్‌లో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎస్ఎం పర్వీన్ తాజ్ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా లబ్ధిదారులు ఇబ్బందిపడి ఎదురు చూడకుండా ఒకరోజు ముందస్తుగా పింఛన్లను కూటమి ప్రభుత్వం పంపిణీ చేయడం జరుగుతోందని ఒకే నెలలో రెండుసార్లు పెన్షన్లు ఇచ్చిన ఘనత చంద్రబాబు నాయుడుకే దక్కిందన్నారు. కార్యక్రమంలో సచివాలయ సెక్రటరీ నాగమల్లు, మాజీ సర్పంచ్ జయచంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ నాగ రాజు, చిటికి శివారెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, మాజీ మండల ప్రధాన కార్యదర్శి ప్రభాకర, వెంకటేశ్వర రెడ్డి, మహేశ్వర రెడ్డి, జనసేన మండల కార్యదర్శి ప్రకాష్ ,మనోహర్ రెడ్డి, పాల్గొన్నారు.











# సామాజిక పెన్షన్ల పంపిణీలో ఏపీ దేశానికే ఆదర్శం

## ఎమ్మెల్యే షాజహాన్ బాషా



మదనపల్లె టౌన్, మేజర్ న్యూస్ : దేశానికే ఆదర్శంగా రాష్ట్రంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ జరుగుతోందని మదనపల్లి నియోజకవర్గం శాసన సభ్యులు షాజహాన్ బాషా పేర్కొన్నారు. శనివారం నియోజకవర్గంలో సెప్టెంబర్ నెలకు సంబంధించి ఒక రోజు ముందుగానే లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఉదయం మదనపల్లి రూరల్ పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సాయంత్రం వరకు వివిధ ప్రదేశాల్లో జరిగిన పంపిణీ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మదనపల్లి రూరల్ నందు ఎంపిడిఓ భాను ప్రసాదు స్థానిక టిడిపి నాయకులు, సచివాలయం సిబ్బంది, మదనపల్లి టౌన్‌లో మునిసిపల్ కమీషనర్ ప్రమీల, తహసీల్దార్ ఖాజాబీ, పార్టీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు సకాలంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసి ఆయా కుటుంబాలకు భరోసాను కల్పించడం జరుగుతోందని పేర్కొన్నారు. ఈ విధానం భారతదేశానికే ఆదర్శం గా ఆంధ్రప్రదేశ్ నిలుస్తోందనిరు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఇబ్బంది పెడుతున్న ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఒకటవ తారీఖునే అర్హులైన వారందరికీ పింఛన్లు పంపిణీ చేయడం జరిగిందని స్పష్టం చేశారు. నిధులు కొరత వున్నా మరింత బాధ్యతాయుతంగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. కొన్ని పనులు మంజూరైన ఖజానాలో నిధులు ఖాళీ అయ్యాయని వెల్లడించారు. ఏదేమైనా నియోజకవర్గం మరియు గ్రామాలు, పట్టణ అభివృద్దే ధ్యేయంగా ముందుకు సాగుతామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో చలపతినాదెళ్ల విద్యాసాగర్, షంషీర్, నాగూర్‌వలి, నాదెళ్ల శివ, 34వ వార్డ్ ఇంచార్జ్ బొమ్మిశెట్టి పురుషోత్తం, కోళ్లబైలు ఇంఛార్జ్ ఆర్.శ్రీనివాసులు నాయుడు, 35 వార్డు మాజీ కౌన్సిలర్ రామిశెట్టి ఆంజనేయులు, ఎర్రబెల్లి వెంకటరమణ రెడ్డి, తులసి రామకృష్ణ, మోడెం సిద్దప్ప, రామిశెట్టి నీలకంఠ, రామిశెట్టి కృష్ణ (కమాలమర్రి), తమ్మిశెట్టి రామకృష్ణ, బండి నాగరాజ, రెడ్డి రాయల్స్, వెల్పుల వెంకటేష్, సురేష్, ఆది, చలపతి, ఇంతియాజ్, దుర్గప్రసాద్, వేమయ్య, సుధాకర్ మండల అధికారులు నాయకులు, కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి

## పెన్షన్లను పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్



కడప కలెక్టరేట్ మేజర్‌న్యూస్: ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి పిలుపునిచ్చారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఒకటో తేదీకు ఒక రోజు ముందుగానే శనివారం ఉదయం 5.30 గంటలకే స్థానిక నాగరాజుపేట 23వ వార్డులోని లబ్ధిదా రులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను కలెక్టర్ పంపిణీ చేశారు. ప్రభుత్వ పథకాలు సక్రమంగా, సకాలంలో అందుతు న్నాయా? సచివాలయంలో సేవలు అంది స్తున్నారా? మీ ఆరోగ్యం బాగుందా ? ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు సక్రమంగా వైద్యాన్ని అందిస్తున్నారా .అని లబ్ధిదారులను కలెక్టర్ ఆరా తీశారు. ఇందుకు లబ్ధిదారులు స్పందిస్తూ అధికారులు పథకాల లబ్ధిని అందిస్తున్నారని, సచివాలయం ద్వారా సేవలు, ఆసుపత్రిలో వైద్యం బాగా అందుతుందని కలెక్టర్ తో అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శివశంకర్, లోతేటి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, ప్రభుత్వం ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటుందనే భరోసాను ఇస్తూ..బండి జయలక్ష్మి, షేక్ జిలానీ, సయ్యద్ ఖుర్షీద్ తదితర లబ్ధిదారులకు ఒక్కొక్కరికి 4 వేల రూపాయల చొప్పున ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ఆయన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ ఆనంద్ నాయక్, మున్సిపల్ కమిషనర్ నందన్, సమాచార శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ రాకేష్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు






# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీలో చమర్తి



నందలూరు, మేజర్‌న్యూస్: అన్నమయ్య జిల్లా నందలూరు మండల పరిధిలోని నందలూరు పంచాయితీలో ప్రభుత్వ అధికారులతో కలిసి లబ్ధిదారులకు రాజంపేట టిడిపి పార్లమెంటు అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఒక్కరోజు ముందే పింఛన్ పంపిణీ చేయడం అభినందనీయం అని అన్నారు. కార్యక్రమంలో నందలూరు ఎంపీడీవో సౌభాగ్యమ్మ, సీనియర్ నాయకులు యెద్దుల సుబ్బరాయుడు, నందలూరు సర్పంచ్ రాము, మండల పార్టీ అధ్యక్షులు జంగం శెట్టి సుబ్బయ్య, నాగిరెడ్డిపల్లె మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్, మాజీ కోఆప్షన్ నెంబర్ ముంబార్ భాష, సాయినాథ్, గంగనపల్లి శ్రీను, గంగాధర్, మహబూబ్ భాషా, సురేష్ పాల్గొన్నారు.

# సబ్ జూనియర్ జట్లు ఎంపిక

## టెన్నికాయిట్ జిల్లా అధ్యక్షుడు రవికుమార్



వేంపల్లె మేజర్ న్యూస్: 36వ సబ్ జూనియర్ బాలబాలికల టెన్నికాయిట్ జట్ల ఎంపికలు సెప్టెంబర్ 4న నిర్వహిస్తున్నట్లు టెన్నికాయిట్ జిల్లా అధ్యక్షుడు ఎస్వి రవికుమార్ వెల్లడించారు. స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వ హించే ఎంపికల్లో పాల్గొనే విద్యార్థులు 2010 ఏప్రిల్ 1 తర్వాత జన్మించిన వారై ఉండాలన్నారు. ఎంపికైన విద్యా ర్థులు సెప్టెంబర్ 14 నుంచి 16 వరకు శ్రీకాకుళం జిల్లా, వజ్రపు కొత్తూరులో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా తరుపున పాల్గొంటారన్నారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే జట్ల ఎంపిక, ఎంఇఓ స్టాలిన్ ఐజాక్, హెచ్ఎం శివమునెమ్మ, ఆర్గనైజింగ్ సెక్రటరీలు రాజశేఖర్, ఫ్రాన్సిస్ రవికుమార్, జయప్రద ఆధ్వర్యంలో జరుగుతాయన్నారు. మరిన్ని వివరాలకు ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజశేఖర్ 9440306203 నెంబరుకు సంప్రదించాలని కోరారు.

## అవాంఛనీయ సంఘటనలకు శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

### డి.ఎస్.పి మురళి



పులివెందుల అర్బన్, మేజర్ న్యూస్ : పులివెందుల మండల ప్రజలకు, అన్ని పార్టీల కార్యకర్తలకు, మరియు నాయకులకు అందరికీ పోలీసుల వారి హెచ్చరికలు డీఎస్పీ మురళి జారీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడప జిల్లా యస్.పి హర్షవర్ధన్ రాజు ఐ.పి.యస్ ఆదేశాల మేరకు, పులివెందుల నియోజక వర్గ పరిధిలో, ఎటువంటి అవాంచనీయ సంఘటనలు లేదా శాంతి భద్రతలకు విఘాతం కలిగించే మరి ఏ ఇతర చట్ట వ్యతిరేక చర్యలు నివారించుటలో భాగంగా ముందు జాగ్రత్త చర్యగా సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉన్నదని పులివెందుల డి.యస్.పి బుక్కె మురళి తెలియజేస్తూ ఎటువంటి సభలు, సమావేశాలు గాని, ర్యాలీలు లేదా ధర్నాలు మరి ఏ ఇతర అనధికార మీటింగులను అనుమతులు లేకుండా నిర్వ హించరాదని ,ఇందుకు తప్పిన యెడల ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాలు జరిగితే గాని ఆర్ అండ్ బి అధికారులు స్పందించరా..

### ముత్యాల ప్రసాద్ రావు



పోరుమామిళ్ల మేజర్ న్యూస్: పోరుమామిళ్ల పట్టణంలోని స్టేట్ బ్యాంక్, అంబేద్కర్ సర్కిల్, సాయి బాబా గుడి, కమ్మవారిపల్లె ప్రధాన రహదారుల్లో చిన్నపాటి వర్షం పడితే చాలు పెద్ద ఎత్తున గుంతలు ఏర్పడి, నీరు నిల్వ ఉన్నను చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న ఆర్ అండ్ బి అధికారులపై జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని అంబేద్కర్ సేన రాష్ట్ర కార్యదర్శి ముత్యాల ప్రసాద్ రావు డిమాండ్ చేశారు. రోడ్లపై వాహనదారులకు ప్రమాదం జరిగి ప్రాణాలు పోతేనే అధికారులు స్పందిస్తారా అని ఆయన ప్రశ్నించారు. ఎంతో మంది ప్రమాదాలకు గురై ఆసుపత్రి పాలైన వారు ఎందరో ఉన్నారన్నారు.ఏదైనా ప్రమాదాలు జరిగితే ఆర్ అండ్ బి అధికారులు బాధ్యత వహించాలన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్లపై ఉన్న గుంతలకు మరమ్మతులు చేపట్టకపోతే రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తామని హెచ్చరించారు. కడప జిల్లా కో- కన్వీనర్ పుల్లూరు ఖాజావలి, కన్వీనర్ నాగరాజు, కో కన్వీనర్ చాటకొండ సురేష్ పాల్గొన్నారు.

## మానవీయ విలువల పై అవగాహన



పులివెందుల మేజర్ న్యూస్ : పులివెందులలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థి ప్రేరణ కార్యక్రమంలో భాగంగా మానవీయ విలువలపై అవగాహన కార్యక్రమం జరిగినదని కళాశాల ప్రిన్సిపల్ డా. బి. శ్రీనివాసులు తెలిపారు. వారు మాట్లాడుతూ విద్య అభ్యసించేటప్పుడు మానవతా విలువలను పాటిస్తూ మంచి భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి ప్రొఫెసర్. శేష మహేశ్వరి (జె.ఎన్.టి.యు)మాట్లాడుతూ సమాజం పట్ల అవగాహన కలిగి బాధ్యతతో ప్రకృతి వనరులను కాపాడుకోవాలని అన్నారు. పిఆర్ఒ డా.సి.బాల నారాయణ మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడుకున్న జీవితాన్ని అలవాటు చేసుకోవాలని అన్నారు.వైస్ ప్రిన్సిపల్ సుధీర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఎదుటి వ్యక్తితో స్నేహభావం కలిగి ఉండాలని అన్నారు. డా. కె.విజయలక్ష్మి మాట్లాడుతూ చదువుతోపాటు సంస్కారం కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ యు.శ్రీనీత, డా.రాధిక, డా. రమీజా, గంగిరెడ్డి, హేమావతి, లిఖిత, ఓబుల పతి, శ్రీనివాసులరెడ్డి, వాణి, రెడ్డమ్మ, ప్రవల్లిక, గౌతమి, మహేంద్ర రెడ్డి, సృజన, ధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## వర్షం పడితే చాలు చిత్తడి చిత్తడే



కలసపాడు మేజర్ న్యూస్ : కలసపాడు మండలంలోని దిగువ పల్లె గ్రామంలో చిన్న పాటి వర్షం పడితే చాలు వీధులన్నీ వర్షపు నీటితో చెరువును తలపిస్తున్నాయి.పలుమార్లు అధికారులకు తెలియజేసిన నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. వీధులను జలమయం కావడంతో విద్యార్థుల పాఠశాలకు వెళ్లాలన్న ఇబ్బందికరంగా మారింది.. నీరు నిలువ ఉండడంతో దోమలు ఉత్పత్తి అయి విష జ్వరాలు వచ్చే అవకాశాలు ఉన్నాయని వెంటనే ఉన్నతాధికారులు స్పందించి వీధులలో ఉండే నీటిని తొల గించాలని అదేవిధంగా రోడ్డును హైట్గా వేయాలని కోరుచున్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి వారి సమస్యను పరిష్కరిస్తారో లేదో వేచి చూడాల్సిందే.

## విద్యుత్ అధికారి జయరామిరెడ్డి పదవి విరమణ కార్యక్రమం



పులివెందుల అర్బన్, మేజర్న్యూస్ : పులివెందులలో సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్గా పనిచేస్తున్నా జయరామి రెడ్డి శనివారం పదవీ విరమణ కార్యక్రమముకి ముఖ్యా అతిథిలు గా ముఖ్య అతిథిగా నాగరాజు మరోక ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టెక్నికల్ హరిషేవియా నాయక్ ,మరియూ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగేంద్ర మరియు యూనియన్ నాయకులు, విద్యుద్ ఉద్యోగస్థులు బంధు మిత్రులు హాజరై అథాని సేవలు పులివెందులకు ఎంతో ప్రయోజనము గా పనిచేసాడని పల్లువురు ప్రశంసించారు,జయరామి రెడ్డిని సన్మానించి ఆతనికి ఆయురారోగ్యాలు అందించాలని భగవంతుడిని ప్రార్థించారు.

## కేంద్ర కమ్యూనికేషన్ మినిస్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ను కలిసిన గ్రామీణ తపాలా ఉద్యోగులు



జమ్ములమడుగు రూరల్ మేజర్న్యూస్: ప్రొద్దుటూరు డివిజన్ చెందిన గ్రామీణ తపాలా ఉద్యోగులు తమ యొక్క సమస్యల పరిష్కారానికై శనివారం నాడు కేంద్ర కమ్యూనికేషన్ మినిస్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ను ఆయన స్వగృహం నందు కలిసి గ్రామీణ తపాలా ఉద్యోగులు యొక్క సమస్యలను, కేంద్ర తపాల శాఖకు వారు వెన్నెముకల పనిచేస్తున్నటువంటి తీరును వివరించారు. గ్రామీణ తపాల ఉద్యోగులు 2022, 2023కు పోస్ట్మన్, ఎంటిఎస్ ప్రమోషనల్ ఢిల్లీ సర్కిల్ నందు ఖాళీ ఉన్నల పోస్టులకు అప్లై చేసి సంవత్సరమవుతున్న వాటి యొక్క మెరిట్ లిస్ట్ ఫలితాలు ఇంతవరకు విడుదల చేయలేదని కేంద్ర కమ్యూనికేషన్ మినిస్టర్ కు తెలియజేశారు. వెంటనే చొరవ తీసుకొని ఢిల్లీ ఫలితాలు మెరిట్లిస్ట్ విడుదల చేయాలని కోరారు. అనంతరం గ్రామీణ తపాల ఉద్యోగులు మాట్లాడుతూ కేంద్ర తపాల శాఖలో గ్రామీణ తపాలా ఉద్యోగులు ఎనలేని సేవలందిస్తున్నారని తెలిపారు, కేంద్ర తపాల శాఖ రెవెన్యూ గ్రామీణ తపాలా ఉద్యోగుల ద్వారానే ఉత్పత్తి జరుగుతుందని తెలియజేశారు. అన్ని విధాల సేవలు అందిస్తున్నటువంటి గ్రామీణ తపాలా ఉద్యోగులకు సాలిచాలని వేతనాలు అందించటం చాలా బాధాకరమని, తమ యొక్క సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం వెంటనే ఎనిమిది గంటల వేతనాన్ని అందిస్తూ, సివిల్ సర్వెంట్ హోదా ఇవ్వాలని కేంద్ర కమ్యూనికేషన్ మినిస్టర్కు విన్నవించారు. గ్రామీణ తపాలా ఉద్యోగుల సమస్యలు విన్న కేంద్ర కమ్యూనికేషన్ మినిస్టర్ వెంటనే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేశారు.

## శ్రావణ శనివారం వెంకన్నకు ప్రత్యేక పూజలు



సింహాద్రిపురం మేజర్ న్యూస్ : సింహాద్రిపురంలో శ్రావణ మాసం చివరి శనివారం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఉదయాస్తమాన స్వామివారికి శ్రీ వారికి పంచామృత అభిషేక పూజలు ప్రత్యేక పూజలను ప్రధాన అర్చకులు శ్రీ హరి ప్రసాద్ శర్మ చేపట్టారు. అనంతరం ఆలయ ప్రాంగణంలోభాగవత పండితులు భాగవత పఠనం గా వించారు. అనంతరం ఆలయ నిర్వాహణ ఏర్పాటు చేసిన తీర్థ ప్రసాదాలు భక్తులకు పంపిణీ చేశారు.

## ఆత్మహత్య చేసుకోబోతున్న వృద్ధుడిని కాపాడిన పోలీసులు

### నదిలో దూకి ఆత్మహత్య చేసుకుంటుండగా అడ్డుకున్న వైనం



చెన్నూరు, మేజర్న్యూస్: కుటుంబ సభ్యులు పట్టించుకోలేదనే నేపథ్యంలో ఓ వృద్ధుడు నదిలో దూకి ఆత్మహత్య చేసుకోబోతుండగా పోలీసులు నిండు ప్రాణాన్ని కాపాడిన సంఘటన చెన్నూరులో చోటు చేసుకుంది.సీఐ అర్.పురుషోత్తం రాజు అందించిన సమాచారం మేరకు కడప టౌన్ ప్రకాష్ నగర్ కు చెందిన మండ్ల సంటెన్న (72) అనే వృద్ధుడు మోకాళ్ళ నొప్పులతో బాధపడుతుంటే కుటుంబ సభ్యులు ఎవరు పట్టించుకోలేదని మనస్థాపానికి గురై చెన్నూరు మండలంలోని కొండపేట బ్రిడ్జి పై నుండి పెన్నా నదిలోకి దూకి ఆత్మహత్య చేసుకునేందుకు యత్నించాడు.ఈ విషయం తెలుసుకున్న సీఐ పురుషోత్తం రాజు వెంటనే తన సిబ్బంది ఏఎస్ఐ సుధాకర్, కానిస్టేబుల్ శ్రీనివాసరాజు లను అప్రమత్తం చేసి సంఘటనా స్థలానికి పంపించి వృద్ధుడి ప్రాణాలు కాపాడారు.ఈ మేరకు అతని కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి పిలిపించి మండ్ల సంటెన్న ను అప్పగించినట్లు సీఐ తెలిపారు.ఈ సందర్భంగా సంటెన్న కుటుంబ సభ్యులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రైవేట్ పాఠశాలల నియోజకవర్గ అధ్యక్షునిగా టీవీ సుబ్బారెడ్డి ఎన్నిక



కమలాపురం మేజర్ న్యూస్ : కమలాపురం నియోజకవర్గం ప్రైవేట్ పాఠశాలల అసోషన్ అధ్యక్షులుగా స్థానిక సూర్య ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ సుబ్బారెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని అధ్యక్షులు సుబ్బారెడ్డి తెలిపారు శనివారం స్థానిక సూర్య హై స్కూల్ పాఠశాల నందు కమలాపురం నియోజకవర్గ ఆన్ ఎయిడెడ్ ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్లతో సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు బాలవికాస్ కరస్పాండెంట్ %ది%. గంగయ్య అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా ప్రైవేట్ పాఠశాల రెస్పాండ్ల సమస్యలపై చర్చించడం జరిగింది అనంతరం అధ్యక్షుడు గంగయ్య మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల్లో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం అందరం ఏకమై కృషి చేద్దామని తెలిపారు సమావేశ అనంతరం సూర్య పాఠశాల కరస్పాండెంట్ టీవీ సుబ్బారెడ్డిని నియోజకవర్గ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు ఈ సందర్భంగా నూతన అధ్యక్షునిగా ఎన్నికైన టివి సుబ్బారెడ్డి మాట్లాడుతూ కమలాపురం నియోజకవర్గంలోని ప్రైవేట్ పాఠశాలల సమావేశంలో నిర్వహించి సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ నియోజకవర్గ అధ్యక్షునిగా నన్ను ఎన్నుకున్నందుకు అందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నానని తెలిపారు.

## విద్యుత్ శాఖ లైన్ మెన్‌గా ఇండ్ల జనార్దన్ బాధ్యతలు



కలసపాడు, మేజర్ న్యూస్ : విద్యుత్ శాఖ కలసపాడు సెక్షన్ పరిధిలో మండల లైన్ మెన్‌గా శనివారం విద్యుత్ శాఖ మండల అధికారి రమేష్ బాబు గారి ఆధ్వర్యంలో లైన్ మెన్‌గా ఇండ్ల జనార్దన్ బాధ్యతలు తీసుకున్నారు. లైన్ మెన్ జనార్ధన్ మాట్లాడుతూ ప్రజలకు రైతులకు అన్నివేళలా అందుబాటులో ఉండి విద్యుత్ సమస్య ఏమి వచ్చినచో పరిష్కరిస్తానని ఆయన అన్నారు.

## మట్కా నిర్వాహకులు అరెస్ట్

ఖాజీపేట, మేజర్‌న్యూస్ : ఖాజీపేట ఒక్కిలేరు సమీపంలో మక్కా నిర్వహిస్తున్నట్లు సమాచారం రావడంతో కాజీపేట సీఐ మోహన్ దాడులు చేసి టప్పు రియాజ్, జిలాని భాష, షేక్ జిలాన్ లను అదుపులోకి తీసుకున్నారు.. వారిని విచారించి వారి వద్ద ఉన్న స్లిప్పులతో పాటు, 21,800 నగదు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు.. సుంకేసుల గ్రామానికి చెందిన రామయ్య అనే వ్యక్తిని సీఐ మోహన్ అదుపులోకి తీసుకొని విచారించగా అతని వద్ద మట్క స్లిప్పులతో పాటు 7120 నగదును స్వాధీనం చేసుకున్నారు.. కేసు నమోదు చేశారు.. మట్కా ఎక్కడండి జరిగిన సహించేది లేదని.. చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: విద్యుత్ ఏ.ఈ



కలసపాడు, మేజర్‌న్యూస్: వర్షాకాలంలో విద్యుత్ ప్రమాద జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలసపాడు విద్యుత్ ఏ.ఈ రమేష్‌బాబు తెలిపారు. తడిచిన కరెంటు స్తంభాలు ముట్టకూడదని విద్యుత్ లైన్లో చెట్టుకొమ్మలు విద్యుత్ లైన్లు తగిలిన సంబంధించిన అధికారికి తెలియజేయాలి స్కూల్లో విద్యార్థి విద్యార్థులు విద్యుత్ స్తంభాల ముట్టుకోరాదు ఇంట్లో ఉన్న స్విచ్ బోర్డులను తడిచేతులతో ముట్టుకోరాదు బయటపెట్టిన లైట్స్ నీటితో తడవకుండా చూసుకోవాలి సంబంధించిన వస్తువులు తడిచిన తగలరాదు చిన్న పిల్లలకు కరెంటు వస్తువులు వద్దకు రాకుండా చూసుకోవాలి ఉతికిన బట్టలు ఇనప వైరకు వేయకూడదు వర్షం వలన ముట్టుకోరాదు ఇంట్లో ఉన్న ఈటర్ యొక్క స్విచ్ ఆఫ్ చేసి ప్లగ్ తీసి తర్వాత ప్రక్కన పెట్టాలి ఉరుములు మెరుపులతో వర్షం పడేటప్పుడు డిష్ కనెక్షన్ తీసి వేయాలి వర్షం పడుతున్నప్పుడు ఇంటిలో కరెంటుకు సంబంధించిన పనులు చేయకూడదు ఆఫ్ చేయవలెను వర్షం పడేటప్పుడు కరెం టు లైన్ కింద సెల్ ఫోను మాట్లాడకూడదు వర్షాకాలంలో విద్యుత్ సంబంధించి రైతులు గాని ప్రజలు గాని ఏ సమస్య వచ్చినా మాకు తెలుపగలరు మా సిబ్బంది మీకు అన్నివేళలా అందుబాటులో ఉంటారు అని విద్యుత్ ఏఈ రమేష్ బాబు తెలిపారు..

## ఓంటే వాహనంపై ఊరేగిన సంజీవరాయ స్వామి

### వెల్లాలలో ముగిసిన శ్రావణమాస పూజలు



రాజుపాళెం,మేజర్ న్యూస్: జిల్లాలో ప్రసిద్ధిగాంచిన వెల్లాల శ్రీ చెన్నకేశవ సంజీవరాయ స్వామి ఆలయంలో శ్రావణమాసం చివరి రోజు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ పూజా కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామాల నుంచి కాకుండా పొరుగున ఉన్న జిల్లాల నుంచి కూడా భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు. సాయంత్రం ఓంటే వాహనంపై శ్రీ సంజీవరాయ స్వామి భక్తులకు దర్శనమిచ్చాడు మేళతాళాల మధ్య స్వామి వారి గ్రామోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు స్వామి వారి వాహనం వెంట భక్తులు భజన సంకీర్తనలు ఆలపించారు శ్రీ సంజీవ రాయ ఆర్యవైశ్య అన్నదాన సత్రంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో బి.వి నరసయ్య, దేవస్థానం మాజీ చైర్మన్లు కానాల విజయలక్ష్మి ,రామ సుబ్బారెడ్డి ఉభయ దారులు కానాల బలరామిరెడ్డి దేవస్థానం సీనియర్ అసిస్టెంట్ రామమోహన్ తదితరులు పాల్గొన్నారు

## వైభవంగా వేణుగోపాలస్వామి, సత్యభామ, రుక్మిణిల కల్యాణం

### పట్టు వస్త్రాలు సమర్పించిన ఆలయ ధర్మకర్త నందగోపాల్ రెడ్డి

అట్లూరు, మేజర్‌న్యూస్: అట్లూరు మండల పరిధిలోని లంకమల అభయారణ్యంలోని గోపాల స్వామి కొండలో శ్రావణమాసం నాలుగవ శనివారం సందర్భంగా శ్రీ కొండ గోపాల స్వామి వారి ఆలయంలో శనివారం ఉదయం శ్రీ వేణుగోపాలస్వామి, సత్యభామ, రుక్మిణి ల కళ్యాణం అత్యంత వైభవంగా జరిగింది వేద పండితులు రమేష్ శర్మ, సత్యనారాయణ శర్మ, సురేష్ శర్మ మంత్రో చరణల మధ్య కళ్యాణంను ప్రారంభించారు. ఆలయ ధర్మకర్త తెలుగుదేశం పార్టీ మండల సీనియర్ నాయకులు బోవిళ్ళ నందగోపాల్ రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు బోవిళ్ళ అమర్నాథ్ రెడ్డి ల ఆధ్వర్యంలో స్వామివారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సమర్పించారు అనంతరం పొన్నవోలు సాంబశివారెడ్డి సతీమణి సులోచన, బోవిళ్ళ సునీల్ కుమార్ రెడ్డి సతీమణి పద్మావతి, బోవిళ్ళ జై కృష్ణారెడ్డి, పాలకొండు.రాజ గోపాల్ రెడ్డి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా కళ్యాణోత్సవ కార్యక్రమాన్ని వేద పండితులు మంత్రోచ్ఛరణల మధ్య మంగళ వాయిద్యాల నడుమ కన్నుల పండుగ గా నిర్వహించారు. కల్యాణోత్సవ కార్యక్రమానికి విశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తులందరికీ ధర్మకర్త సహకారంతో ఒక్కో మహిళా భక్తురాలకు రెండు ముత్యాల తలంబ్రాలు అందించడంతోపాటు, అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు అలాగే స్వామివారి ని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులందరికీ ప్రసాదాలు పంపిణీ చేశారు నందగోపాల్ రెడ్డి , అమర్ నాథ్ రెడ్డిలు శ్రావణమాసం ముగింపు సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరులతో మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శ్రావణమాస వేడుకలను పురస్కరించుకొని శ్రీ కొండ గోపాల స్వామి దేవాలయంలో భక్తులందరూ కలిసి,మెలిసి స్వామివారి ఉత్సవాలను అంగరంగ వైభవంగా జరుపుకోవడం సంతోషకరమన్నారు.



స్వామి వారి కళ్యాణం నిర్వహించడం వల్ల ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉంటూ సకాలంలో వర్షాలు పడి పాడిపంటలు అభివృద్ధి చెందడంతో పాటు స్వామివారి అనుగ్రహం కలిగి ఉండి ఆయురారోగ్యాలతో ఉంటారన్నారు. స్వామివారి కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కళ్యాణోత్సవ కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా అట్లూరు ఎస్సై రామకృష్ణ భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు

## కర్ణాటక మద్యం పట్టివేత ముగ్గురు అరెస్ట్

పీలేరు మేజర్ న్యూస్ పీలేరు అర్బన్ పిఎస్ సబ్ - ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బాలక్రిష్ణకు వచ్చిన రహస్య సమాచార మేరకు అధికారుల ఆదేశాల మేరకు పీలేరు మండలంలోని దొడ్డిపల్లి పంచాయతీలోని దొడ్డిపల్లి, ఆకులవారిపల్లి, మదనపల్లి రోడ్డులోని ఇండస్ట్రీయల్ ఎస్టేట్ మొదలగు ప్రాంతల నందు చట్ట వ్యతిరేక కార్యక్రమలైన అక్రమ మద్యం, అక్రమ సారాయి నిల్వలు మొదలగు వాటి గురించి నిర్మూలన కొరకు గస్తీ తిరుగుతూ ఉండగా మధ్యాహ్నం సుమారు 3:30 గంటలకు మదనపల్లి వైపు నుండి ఒక కారు పీలేరు వైపు వస్తూ ఉండి పోలీసు వాహనం చూసి సదరు కారులో ఉండినవారు కారును వేగంగా నడుపుకుంటూ కుమ్మరిపల్లి వైపు వెళ్లగా వారిని పట్టుకోవడానికి వారిని పోలీస్ వాహనముతో వెంబడించగా కారు డ్రైవర్ కారును నిలిపి అందులో నుండి దూకి పారిపోగా కారులో ఉండిన మిగతా నలుగురిని పట్టుకొని కారును తనిఖీ చేయగా అందులో కర్ణాటక రాష్ట్రం నకు సంబంధించిన 23 మద్యం బాటిళ్లు ఉండినట్లు కారులో ఉండిన వారిని విచారించగా వారిలో బి గణేష్ బాబు అతని మామ గణేష్ కుమార్ అతని స్నేహితుడైన దేవేంద్ర ఒక బాల నేరస్తుడు వారు నిన్నటి దినం కర్ణాటక నుండి పై మద్యం బాటిళ్ళను కొని వాటిని పీలేరు నందు అమ్ముకుందామని వస్తూ ఉండగా పై వారిని అరెస్ట్ చేసి వారి వద్ద ఉండిన 23 మద్యం బాటలను వాటి విలువ సుమారు 7000 రూపా యలు ఉండును. మద్యం సరఫరా చేయుటకు వాడుతూ ఉండిన కారును కూడా సీట్ చేయడమైనది వారిలో గణేష్ కుమార్ పైన ఇది వరలో మద్యం అక్రమ రవాణా చేస్తుండడంతో అతన అతనిపైన మొలకలచెరువు, కొత్తకోట పోలీస్ స్టేషన్‌ల నందు రెండు మద్యం కేసులు ఉండినట్లు కారులో నుండి దూకి పారిపోయిన కార్ డ్రైవర్ నాగరాజ మరియు చట్టంతో సంఘర్షణ పడిన బాల నేరస్తుడు



ఇద్దరు కలిసి మదనపల్లి టౌన్‌లోని వెనుక ఉన్న ఒక ఇంటిలో మదనపల్లి టౌన్‌లోని పల్లి నందు ఒక ఇంటిలోఅంగళ్లు నందు ఒక ఇల్లు మొత్తము మూడు ఇండ్లలో రాత్రిపూట దొంగతనాలు చేసి వారి పై కేసులు నమోదు కాబడి వారు పోలీస్ వారికి దొరకకుండా తప్పించుకొని తిరుగుతున్నారని పై ముగ్గుర్ని రిమాండ్‌కి పంపడమైనది మరియు చట్టంతో సంఘర్షణ పడిన బాలనేరస్తున్ని జువెనైల్‌కి పంపడమైనది. నేరస్తులను పట్టుకోవడంల చాకచక్యంగా వ్యవహరించిన ఎస్సై బాలక్రిష్ణ, పోలీస్ కానిస్టేబుల్ విజయ్, హెూంగార్డ్ శివ సిబ్బందిని రాజశ్రీ రాయచోటి డిఎస్పి రామచంద్రరావు అభినందించడమైనది. పై విదముగా అనుమానముగా కార్లు నందు గుర్తు తెలియని వ్యక్తులు అక్రమ మద్యం గంజాయి చట్ట వ్యతిరేఖ కార్యక్రమాలు పీలేరు టౌన్ పరిసర ప్రాం తాల నందు చేయు వారి గురించి పోలీసు వారికి తెలియపరచవలెనని కోరారు.

## ప్రతి ఒక్కరికి పింఛను అందాలి ఎమ్మెల్యే శ్రీధర్

చిట్వేలి మేజర్ న్యూస్ అన్న మయ్య జిల్లా చిట్వేలి మండలం ప్రతినెలా ఒకటవ తేదీ వచ్చిం దంటే వయసు మళ్ళిన పండుటకు లలో ప్రభుత్వం పింఛన్ పంపిణీ కోసం ఎదురు చూస్తూ ఉంటారు చిట్వేలి మండలంలోని సిద్ధారెడ్డి పల్లిలో పింఛన్ పంపిణీ కార్య క్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రజలను ఇబ్బంది పెట్టకూడదు అని ఉద్దేశంతో అలాగే ఉద్యోగస్తులను కూడా గౌరవించాలని సంకల్పంతో ఆదివారము రోజున కాకుండా రాష్ట్ర చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా 31వ తేదీనే పింఛన్ పంపిణీ కార్యక్రమం చేయడం నిజంగా పరిపాలన పైన వారి కున్న అవగాహనను పరిజ్ఞానాన్ని తెలియజేస్తుందని ఆయన అన్నారు పవన్ కళ్యాణ్ నీతి నిజాయితీకి మారుపేరని ఎటువంటి పరిస్థితులలో ఆలస్యం చేస్తే సహించేదే లేదని ప్రతి ఒక్కరికి పింఛన్ పంపిణీ జరగాలని తెలిపారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

